లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:340 మంగళవారం 3-2-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## లోక్‌సభలో దుమారం రేపిన
# రాహుల్ వ్యాఖ్యలు..







(న్యూ ఢిల్లీ నుంచి)
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం నాడు లోక్‌సభలో దేశభద్రత అంశంపై అత్యంత తీవ్రత లో వాగ్వాదం చోటుచేసుకుంది.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై డిస్కషన్ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ భద్రతపై ఆరోపణలు చేశారు. భారత సరిహద్దుల్లో చైనా దురాక్రమణకు పాల్పడుతోందని, కైలాష్ పర్వాతల వద్ద చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని వ్యాఖ్యలు చేశారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవణే రాసినట్లుగా చెబుతున్న ప్రచురణ కాని పుస్తకంలోని అంశాలను ఆయన ఉటంకిస్తూ, దేశ రక్షణ సన్నద్ధతపై ప్రశ్నలు సంధించడం సభలో బాగా దుమారానికి దారితీసింది.రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు తీవ్రస్థాయిలో స్పందించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుంటూ.. ఆధారాలు లేని, ఇంకా ప్రచురణకు నోచుకోని పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించడం నిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం చెప్పారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు కూడా రాహుల్ వ్యాఖ్యలను ఖండించారు. దేశ భద్రత వంటి సున్నితమైన అంశంపై బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి కల్పిత వాదనలు చేయడం సైన్యాన్ని అవమానించడమేనని రిజిజు మండిపడ్డారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తోపులాట, నినాదాలతో సభ అట్టుడికిపోయింది.

**రాహుల్ కు మద్దతుగా నిలిచిన అఖిలేష్ యాదవ్**
సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ లేచి నిలబడి రాహుల్‌కు మద్దతుగా ప్రకటన చేశారు. రాహుల్‌ను ఆ పుస్తకంపై మాట్లాడటానికి అనుమతించాలని ఆయన లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. చైనా అంశం సున్నితమైనది. కానీ స్పీకర్ రాహుల్‌తో మాట్లాడుతూ, ఆయన సభ మర్యాదను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అధికారపక్షాలను లక్ష్యంగా చేసుకుని రాహుల్ మాట్లాడుతూ, "వారు పుస్తకానికి భయపడుతున్నారు. వారు భయపడకపోతే, నన్ను చదవనివ్వండి" అని అన్నారు. ఇదిలా ఉండగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సభ నిబంధనల ప్రకారం నడుస్తుందని అన్నారు. నరవణే పుస్తకంలో తప్పుడు వాదనలు ఉన్నాయని, అందుకే ఆ పుస్తకాన్ని ప్రచురించడానికి అనుమతించలేదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇప్పుడు రాహుల్ అదే పుస్తకాన్ని చదువుతున్నాడు, అది తప్పు అని రాజ్‌నాథ్ సింగ్ తేల్చి చెప్పారు.

## పాక్ వలస హిందువులకు
# నివాసం కల్పించండి
## : సుప్రీం కోర్ట్



(న్యూ ఢిల్లీ నుంచి)
పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన షెడ్యూల్డ్ కాస్ట్ హిందువులకు కేవలం భారత పౌరసత్వం ఇవ్వడం మాత్రమే సరిపోదని, వారికి గౌరవప్రదమైన నివాస సదుపాయాలు కూడా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సుప్రీంకోర్టు స్పష్టం .ఢిల్లీలోని మజ్ను కా తిలా ప్రాంతంలో, సిగ్నేచర్ బ్రిడ్జి సమీపంలో నివసిస్తున్న కుటుంబాల బలవంతపు తరలింపుపై దాఖలైన పిటిషన్ పై సోమవారం నాడు జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ముఖ్య వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్ కోటేశ్వర్ సింగ్ పాల్గొన్నారు. పౌరసత్వం ఇచ్చినప్పటికీ, ఈ కుటుంబాలు ఇంకా తమ నివాసాల నుంచి తరిమేసే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. పౌరసత్వంతో పాటు పునరావాసం, గృహ వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అలా చేస్తేనే ఈ వర్గాలు గౌరవంగా జీవించగలుగుతాయని పేర్కొంది. ఈ అంశంపై ప్రభుత్వం 4 వారాల్లో తన సమాధానం దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అంతవరకూ ఈ కుటుంబాలను తరలించేలా ఎలాంటి చర్యలు లేదా అభివృద్ధి పనులు చేపట్టవద్దని ఆదేశిస్తూ తాత్కాలిక రక్షణ కల్పించింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో సుమారు 250 కుటుంబాలకు చెందిన వెయ్యికి పైగా మందికి ఉపశమనం లభించింది. సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న వీరు, తమ నివాసం, పునరావాసంపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో కోర్టు ఆదేశాలు కీలకంగా మారాయి. ఈ వ్యవహారం ప్రస్తుతం ఢిల్లీలో వలస వచ్చిన కుటుంబాల హక్కులు, గౌరవప్రదమైన జీవనంపై సాగుతున్న చర్చలకు మరింత ప్రాధాన్యాన్నిచ్చింది.

## అమెరికా పర్యటనకు
# జయశంకర్..

(న్యూ ఢిల్లీ నుంచి)
ఇండియా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికా పర్యటనకు వెళ్తున్నారు. ఫిబ్రవరి 2 నుండి 4 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నిర్వహించే ముఖ్య ఖనిజాల మంత్రుల సమావేశంలో పాల్గొంటారు.ఈ సమావేశంలో ముఖ్య ఖనిజాల్లో వ్యూహాత్మక సహకారంపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఇక పర్యటనలో భాగంగా జైశంకర్.. అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమవుతారు.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచ దేశాలపై సుంకాల యుద్ధం ప్రకటించారు. భారత్‌పై తొలుత 25 శాతం సుంకం విధించగా... రష్యా దగ్గర చమురు కొనుగోలు చేస్తున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత్‌పై 50 శాతం సుంకం విధించినట్లైంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య



సంబంధాలు ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉన్నాయి.భారత్-అమెరికా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై ప్రతిష్టంభన నెలకొంది. 2 దేశాల మధ్య వాణిజ్య చర్చలపై ఇరు దేశాల అధికారులు చర్చించారు. అయినా కూడా ఒక కొలిక్కి రాలేదు. ఈ విషయంపై కూడా జైశంకర్ చర్చించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

## పని చేయించుకోని జీతాలు ఇవ్వని వైసీపీ మాజీ జెడ్పీటీసీపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**- వైసీపీ హయాంలో వారసత్వ భూమి కబ్జా.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**
**- డ్వాక్రా మహిళల సాగు భూమిపై మాజీ సర్పంచ్ కన్ను.. చర్యలు తీసుకోవాలంటూ వినతి**
**- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**- మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఏపీ శెట్టి బలిజా వెల్ఫేర్ అండ్ - డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు**




మంగళగిరి లక్ష్యం న్యూస్:
గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన చెందిన బాలకృష్ణ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తాను, తన భార్య గత మూడు సంవత్సరాలుగా ఒక వైసీపీ మాజీ జెడ్పీటీసీ వద్ద పని చేశాం. ఆ కాలంలో నిరంతరంగా సేవలందించినప్పటికీ తమకు రావాల్సిన జీతాలను ఇవ్వకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. ఇదే సమయంలో వారి 7 సంవత్సరాల తన చిన్న కుమారుడికి బ్లడ్ క్యాన్సర్ రావడంతో సరైన చికిత్స అందించడానికి ఆర్థిక స్థోమత లేక తీవ్ర కష్టాలు ఎదుర్కొన్నాం. బాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కూడా తమ జీతాలు ఇవ్వకపోవడంతో చికిత్స పూర్తిగా చేయించలేకపోయామని చివరికి తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయంపై జిల్లా పోలీసు అధికారులను ఆశ్రయించినా సరైన న్యాయం జరగలేదు. రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తి కావడంతో అతనిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు భయపడుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఏపీ శెట్టి బలిజా వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.పల్నాడు జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన కామిశెట్టి చెన్నకేశవరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం. 363లో 2.50 ఎకరాల భూమి తమ పూర్వీకుల నుండి 1995 నుండి తనకు వారసత్వంగా సంక్రమించింది.

# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు..




మంగళగిరి లక్ష్యం న్యూస్:
ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి.. మొన్న అంబటి రాంబాబు, నిన్న జోగి రమేష్ ఇళ్లపై జరిగిన దాడులు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఏపీ రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు జరుగుతున్నాయని, శాంతిభద్రతలు క్షీణించాయని వైసీపీ విరుచుకుపడుతోంది.వైసీపీ విమర్శలతో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం అలర్ట్ అయింది. వైసీపీ వ్యాఖ్యలకు టీడీపీ శ్రేణులు భావోద్వేగంతో స్పందిస్తుండటంతో పార్టీని వివాదాలు చుట్టుముడుతున్నాయి. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని గ్రహించిన చంద్రబాబు, వెంటనే అప్రమత్తమయ్యారు. టీడీపీ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు.అధికారం కోల్పోయామనే అసహనంతో ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కుట్రలకు తెరలేపారన్నారు చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, సీనియర్ నేతలు బాధ్యత వహించాలన్నారు చంద్రబాబు.. రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులను సాధించి అభివృద్ధి చేయాలన్నదే టీడీపీ ప్రధాన అజెండా అని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. దీనిని చెడగొట్టేందుకు వైసీపీ శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైసీపీ ట్రాప్‌లో పడొద్దని సూచించారు.

## కాపుల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

**- కాపుల భవిష్యత్తు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉంది.**
**- బ్రిటిష్ కాలం నుండి ఉన్న కాపు రిజర్వేషన్లను నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి రద్దు చేస్తే.. దామోదరం సంజీవయ్య, చంద్రబాబు నాయుడు మాత్రమే వాటిని పునరుద్ధరించారు.**
**- చంద్రబాబు ఇచ్చిన కాపు రిజర్వేషన్లను అధికారంలోకి రాగానే జగన్ రద్దు చేసి కాపులకు తీరని అన్యాయం చేశారు.**
**- వంగవీటి రంగాను రౌడీ అని, ఆయనను చంపితే తప్పేంటని అన్న గౌతమ్ రెడ్డికి ఆరు నెలలకే ఫైబర్ నెట్ చైర్మన్ పదవి ఇచ్చి జగన్ సత్కరించారు.**
**- తన పేరు పక్కన 'రెడ్డి' అని తగిలించుకున్న ముద్రగడ పద్మనాభం గారు, ఇప్పుడు కాపుల గురించి మాట్లాడటం ఆయన మనస్సాక్షికే వదిలేస్తున్నాం.**
**- చంద్రబాబు నాయుడి దివంగత తల్లిదండ్రులను బూతులు తిట్టిన అంబటి రాంబాబును అప్పుడే జగన్ ఎందుకు వారించలేదు?**
**- నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

మంగళగిరి లక్ష్యం న్యూస్:
కాపుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత వైఎస్ఆర్సీపీకి ఏమాత్రం లేదని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాపుల అభివృద్ధి, సామాజిక గౌరవం, రాజకీయ భవిష్యత్తు అన్నీ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా బలిజ బిడ్డ రత్నసభాపతి గారిని స్పీకర్‌గా కూర్చోబెట్టిన ఘనత టిడిపిది. పసుపులేటి బ్రహ్మయ్య, రామచంద్రయ్య, పాలకొండరాయుడు వంటి ఎంతో మందికి ఉన్నత రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది చంద్రబాబు గారే. ఆఖరికి అత్యంత పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవిని ఆదికేశవుల నాయుడు, చదలవాడ కృష్ణమూర్తి వంటి




## రాష్ట్రాభివృద్ధికి వైసీపీ వైరస్‌లా మారింది:
### - మంత్రి అనగాని సత్యప్రసాద్

మంగళగిరి లక్ష్యం న్యూస్:
రాష్ట్రంలో అల్లర్లు, అశాంతి సృష్టించేలా జగన్ సైకో ముఠా కుట్రలు చేస్తోందని... రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధికి వైసీపీ, జగన్ వైరస్‌లా మారాయి. గత వైసీపీ పాలనలో గాడి తప్పిన పాలనను సీఎం చంద్రబాబు సరిచేస్తున్నారు. బూతులు తిట్టడం, అనైతిక వ్యాఖ్యలు చేయడం, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ రాజకీయ సిద్ధాంతం. అధికారంలో ఉన్న అధికారం లేకపోయినా ఇదే సిద్ధాంతాన్ని జగన్ అమలు చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి అన్నా, తెలుగు వాళ్ల అభివృద్ధి అన్న జగన్‌కు గిట్టదు. విద్వేషాలు, విధ్వంసాలతో రాజకీయం చేయడం వైసీపీ డీఎన్ఏ. మాట చాలా శక్తివంతమైనది. మంచి మాట ఐక్యతను, చెడు మాట అశాంతిని పెంచుతుందని వైసీపీ నాయకులు గ్రహించాలి. అమరావతి రైతులను దూషించడం, మండలి చైర్మన్‌పై దాడి చేయడం వైసీపీ రాజకీయ స్వభావానికి నిదర్శనం. తోట చందయ్యను గొంతు కోసి చంపేశారు. అమర్ అనే 14 ఏళ్ల బాలుడి హత్య చేశారు. వాళ్ల ప్రకారం ముం ప్రతికార్య చర్యలు తీసుకోవడం లేదు. ఆ కుటుంబాలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తున్నాం. ఆ కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకున్నాం.

**పాలు లేకుండానే 60 లక్షల కేజీల కల్తీ నెయ్యి తీశారు:**
చుక్క పాలు వినియోగించకుండానే, ఆవులు లేకుండానే 60 లక్షల కేజీల కల్తీ నెయ్యిని వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో వినియోగించారు. ఇదే విషయాన్ని సెట్ తన నివేదికలో వెల్లడించింది. జంతువుల కొవ్వు కలిసింది అనేది స్పష్టంగా చెప్పారు. రిపోర్టులను తారుమారు చేసి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. కల్తీ నెయ్యి వినియోగించి దొరికిపోయిన దొంగ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు పెట్టి అల్లర్లు సృష్టించేలా వ్యవహరిస్తున్నారు. గత ఐదేళ్లు బూతు రాజకీయాలు చేసిన వైసీపీ శ్రేణులు, నేటికీ అదే ధోరణి




కొనసాగిస్తున్నారు. చట్ట ప్రకారమే వైసీపీ సైకో ముఠాకు తగిన బుద్ధి చెబుతాం. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినా వైసీపీ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదు. జగన్‌ను చూసి భూమన, అంబటి, జోగి లాంటి నేతలు యథా రాజా థతా ప్రజా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. తప్పు చేసి కులం కార్డు వాడటం సిగ్గుచేటు.

**రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చేలా కేంద్ర బడ్జెట్:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడింది. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వడం, డేటా సెంటర్లు, స్పీడ్ ట్రైన్‌లకు నిధులు కేటాయించారు. పెట్టుబడులను ఆకర్షించేలా కేంద్రం బడ్జెట్ ఉంది. చంద్రబాబు, పవన్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోంది. సీఎం చంద్రబాబు రోజుకు 20 గంటలు రాష్ట్రం కోసం పనిచేస్తున్నారు. ఇలాంటి మంచి వాతావరణంలో బడ్జెట్ పై చర్చించకుండా కులాలు, మతాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు, లోకేష్ లు యజ్ఞం చేస్తుంటే... జగన్, సైకో ముఠా రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు.

**విధ్వంసం కాదు -- అభివృద్ధే టీడీపీ ఎజెండా.**
తప్పు చేస్తే పార్టీతో సంబంధం లేకుండా ఎంతవారినైనా చట్టం ప్రకారమే శిక్షిస్తాం. టీడీపీ శ్రేణులకు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు. దాడులు చేయడం మన పార్టీ సంస్కృతి కాదని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. గత 45 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా అభివృద్ధి సంక్షేమం కోసమే పనిచేశాం.

# గత వారం రోజులు గా రాష్ట్రంలో ఆటవిక పాలన, రాక్షస పాలన జరుగుతుంది...

**– మాజీ ఎమ్మెల్యే సింహాద్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న తిరుమల లడ్డు వివాదం, అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఫ్లెక్సీలు వేసి వైయస్ఆర్ సీపీ నాయకుల పై తప్పుడు ఆరోపణలు, ఇళ్లపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన:–అవనిగడ్డ వైసీపీ నేతలు...**







**అవనిగడ్డ ఫిబ్రవరి 2 లక్ష్యం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలలో శ్రీవారి ప్రసాదం లడ్డుపై కూటమి చేస్తున్న దుష్ప్రచారానికి, వైసిపి నాయకులు ఇళ్లపై జరుగుతున్న దాడులకి తగిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని పార్టీ పిలుపు మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి, ఆదేశాల మేరకు స్థానిక అవనిగడ్డ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరిన అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు...

అనంతరం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ రాజకీయ స్వలాభం కోసం చంద్రబాబు నాయుడు ఎంతటికైనా దిగజారుతాడనడానికి నిదర్శనం తిరుమల లడ్డు కలియుగ దేవుడైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు పై కూడా ఆరోపణలు చేసిన వ్యక్తి చంద్రబాబు రాజకీయంగా జగన్మోహన్ రెడ్డి గారిని అణగదొక్కాలని చేసిన కుటిల ప్రయత్నం హిందూ సమాజాన్ని జగన్మోహన్ రెడ్డి గారికి దూరం చేయాలని కూటమి నాయకులు తిరుమల లడ్డూ పై విష ప్రచారం చేస్తున్నారని, కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు జంతువుల కొవ్వు కలిపాడని జగన్మోహన్ రెడ్డి గారిపై నిందలు వేస్తున్నారని, చీఱదీ ల్యాబ్ రిపోర్ట్ తేలిన తర్వాతే ప్రకటించానన్న చంద్రబాబు నాయుడు, చీఱదీ ల్యాబ్ కు పంపించిన శాంపిల్ ఎవరి హయాంలో తీసిందో చంద్రబాబు తెలపాలని అన్నారు..

ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ గారు మాట్లాడుతూ కూటమి హయాంలో తీసిన శాంపిల్స్ కి జగన్మోహన్ రెడ్డి హయాంలో కల్తీ ఉందని బాబు చెప్పడం ఎంతవరకు సమంజసమని, ఎటువంటి సాక్ష్యాలు ఆధారాలు లేకుండానే నిరాధారణమైనటువంటి ఆరోపణలు చేసి హిందూ మనోభావాలు దెబ్బ తింటుంటే లోతుగా దర్యాప్తు చేయాలంటూ సుప్రీం సిట్ వేసిందని, సంపూర్ణమైన దర్యాప్తు తర్వాత సీబీఐ సిట్ ఏ జంతువు కొవ్వు కలపలేదని నిర్ధారణ చేస్తే, అయినా నమ్మని కూటమి ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం చెప్పినా కూడా నమ్మని కూటమి ప్రభుత్వం, చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ చెప్పిందే నిజమా, కల్తీ జరిగిందన్న చంద్రబాబు చార్జ్ షీట్ లో అప్పటి టీటీడీ పాలకుల పేర్లు, వైయస్ఆర్ సీపీ నాయకుల పేర్లు ఎందుకు లేవని, అసత్యమైన ఆరోపణలను ప్రజలకు చేరవేస్తున్న కూటమి నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అంబటి రాంబాబు, విడుదల రజని, జోగి రమేష్ గార్ల పై టీడీపీ నాయకులు దాడులు చేయడం దుర్మార్గపు చర్యని, ఫ్లెక్సీ లకు వైయస్ఆర్ సీపీ నాయకులు సంబంధం లేదంటూ తీసేయాలంటూ అడగడం మా నాయకులు చేసిన తప్పా అని, తీసేయడానికి వెళ్తే పోలీసుల ఎదుట కూటమి నాయకులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని, వందల మంది టీడీపీ నాయకులు చేరి కట్టెలతో రాడ్లతో దాడు చేస్తూ గ్రంథాలయ చైర్మన్ మహిళ నీచాతి నీచమైన భాషలో మాట్లాడుతుంటే మాత్రం కేసులు ఎందుకు పెట్టడం లేదు, దాడులు జరిగిన వారిపైన ఆర్థికంగా నష్టపోయిన వారిపైన కేసులు పెట్టి జైల్లో పెట్టారు, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయారు, కూటమి నాయకులతో కలిసి అహింసను ప్రోత్సహిస్తున్నారు పోలీసులు, ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి పోలీస్ వ్యవస్థ చిరస్థాయిగా ఉంటుంది, అధికారులైనా, రాజకీయ నాయకులైనా రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు...ఈ సమావేశంలో అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్విరాజ్ గారు, మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఏ రాజ్యాంగం అమలు అవుతుందో అర్థం కావడం లేదని, అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని, అమలు చేస్తోందని, కూటమి ప్రభుత్వంలో ఎంతో మంది ప్రజాస్వామ్యం తెలిసిన సీనియర్ నేతలు ఉన్నా వారు మౌనవ్రతం, చేస్తున్నారని, ప్రతిపక్షం ఎలాంటి ఆరోపణలు చేసిన ఏం మాట్లాడినా, అధికార పక్షం చాలా హుందాగా నడుచుకోవాలని, కానీ ప్రభుత్వమే తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేస్తూ వ్యక్తిగత భౌతిక దాడులకు పాల్పడుతూ రాష్ట్రాన్ని బీహార్ గా మార్చేసిందని, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జంతువులకు కలిసింది అంట ఆరోపణలు చేస్తూ, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, శ్రీవారి దయవల్ల సిట్ విచారణలో ఎలాంటి జంతువుల కొవ్వు లేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, శ్రీవారి ప్రసాదం లడ్డు వివాదంపై కూటమి ప్రభుత్వం చేసిన తప్పుడు ఆరోపణలు నిజం కాదని తెలిసేసరికి ఏం చేయాలో తెలీక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై దాడులు చేస్తూ ఇళ్లను కాల్చివేస్తూ హింసకాండ కి తరతీశారని, కూటమి ప్రభుత్వం ఈ పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో చాలా తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు...ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), అవనిగడ్డ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వేకనూరు ఎంపీటీసీ వర్రే నరేష్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్(గోపి), వైఎస్ఆర్సీపీ రైతు విభాగం నాయకులు సామర్ల రాముడు, వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షుడు బొర్రా రామకృష్ణ, వైఎస్ఆర్సీపీ మండల బీసీ నాయకులు అవనిగడ్డ రంగనాథ్, అవనిగడ్డ సాంబయ్య, వైఎస్ఆర్సీపీ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు, అన్నపురెడ్డి పరమాత్మ, సింహాద్రి శివాజీ, నలుకుర్తి వెంకటేశ్వరరావు, మట్టా దయానంద్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీవారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

# ఎంవీ కృష్ణారావు ఔన్నత్యం సదా సుప్రకాశం

**– వీ.కొత్తపాలెం నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర**

**– ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి**





ఎంవీ కృష్ణారావు ఔన్నత్యం సదా సుప్రకాశం అని వీ.కొత్తపాలెం నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం అవనిగడ్డ వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, నాగాయలంక మండలం రేమాలవారిపాలెం, పేర్లవానిలంక గ్రామాల నుంచి కూటమి నాయకులు వేకనూరు సోమేశ్వరరావు, పేర్ల గోవింద రామయ్య, పేర్ల భీమేశ్వరరావు, కైతేపల్లి వీరప్రసాద్, పేర్ల శ్రీహరి, కందుల సోమేశ్వరరావు, కైతేపల్లి కోటేశ్వరరావు, వేకనూరు రమ్యసాయి, పేర్ల సురేష్, పేర్ల నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీ, మండలి అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, కూనపరెడ్డి చంద్రశేఖర్, మండలి రామ్మోహనరావు, కూనపరెడ్డి చంద్రశేఖర్, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, సోమిరెడ్డి, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# దళితులు హత్య అటవికం



**కొండేపి ఫిబ్రవరి 2 లక్ష్యం న్యూస్:**

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా దళితుల మీద దమనకాండ నిరాటంకంగా కొనసాగుతుందని రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం టంగుటూరులో అంబేద్కర్ నగర్ పార్క్ నందు జరిగినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలు మారుతున్నాయి కానీ దాడులు మాత్రం దళితుల మీదే జరగటం అత్యంత హేయమన చర్యని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడును అత్యంత కిరాతకంగా హత్య చేయటం దుర్మార్గం అనీ,ఈ రాష్ట్రంలో ఆటవిక రాజ్యం ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. దళితుల మీద దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అలాగే యూనివర్సిటీలలో బీసీ ఎస్సీ ఎస్టీలపై కొనసాగుతున్న వివక్షతను రూపుమాపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ అధ్యక్షులు కొప్పోలు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి చిటితోటి శ్రీరాములు, ఉపాధ్యక్షులు మేడికొండ లక్ష్మీనారాయణ, పులగర కృష్ణయ్య, దాసరి ప్రసాదు, మెడిద రవి, టి.క్రాంతి పాల్గొన్నారు.

# సక్రమ మంచినీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూడండి

గుంటూరుఫిబ్రవరి 2 (లక్ష్యం న్యూస్)

నగరానికి త్రాగునీటి సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ లో సిబ్బంది, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నీటి సరఫరాకి ముందే క్లోరిన్ తగు మోతాదులో ఉండేలా చూడాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం జిఎంసి హెడ్ వాటర్ వర్క్స్, మానస సరోవరం, నందివెలుగు రోడ్ ఆర్ఓబి, నార్ల ఆడిటోరియం, అన్నమయ్య చెరువు వాకింగ్ ట్రాక్ లను విభాగాధిపతులతో కలిసి పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత హెడ్ వాటర్ వర్క్స్ కి ఉండవల్లి నుండి వస్తున్న నీటి శాతం, ట్రీట్మెంట్, ల్యాబ్, ఆలం, క్లోరిన్ కలపడం, సిబ్బంది, పంపింగ్ పాయింట్స్ తదితర వివరాలను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాలో అతి కీలకమైన హెడ్ వాటర్ వర్క్స్ లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి సరఫరాకి అవసరమైన మోటార్లు మరమత్తుకు గురై, నెలలు గడిచినా చేయకపోవడం తెలుసుకొని, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం మోటార్లను మరమత్తు చేయించాలని ఎస్ఈని ఆదేశించారు. ల్యాబ్, ఫిల్టరేషన్ బెడ్స్ ని పరిశీలించి, నిర్దేశిత టైం ప్రకారం శ్యాంపిల్స్ పరిశీలించి, రికార్డ్ బుక్ లో నమోదు చేయాలన్నారు. మానస సరోవరం పార్క్, నార్ల ఆడిటోరియంలను పరిశీలించి, వాటి అభివృద్ధికి ఇప్పటి వరకు ఉన్న ప్రతిపాదనలను అందించాలని సిటి ప్లానర్, ఎస్ఈలను ఆదేశించారు. అన్నమయ్య చెరువు వాకింగ్ ట్రాక్ లో పెండింగ్ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయలని ఈఈని, నందివెలుగు రోడ్ లోని ఆర్ఓబి సర్వీస్ రోడ్ల వెంబడి విద్యుత్ స్తంభాలు డ్రైన్ వైపుగా ఏర్పాటు చేయడానికి సర్వే చేయాలనీ సిటి ప్లానర్ ని ఆదేశించారు. నార్ల ఆడిటోరియం పరిసరాల్లో చెత్త కుప్పలు గమనించి,



వ్యర్థాలు వేసేవారిని గుర్తించి, అపరాధ రుసుం విధించాలని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.పర్యటనలో కార్పొరేటర్ మానం పద్మశ్రీ, సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ లేకపోతే కఠిన చర్యలు తథ్యం

**గుంటూరుఫిబ్రవరి 2 (లక్ష్యం న్యూస్)**

నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వ్యాపార సంస్థ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలని, 2026-27 ట్రేడ్ ఫీజులు జనరేట్ అయినందున నెలాఖరులోపు చెల్లించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య చట్ట ప్రకారం నగర పరిధిలో వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలని, లేని వారు తక్షణం అందుబాటులోని వార్డ్ సచివాలయంలోని శానిటేషన్ కార్యదర్శికి దరఖాస్తులు



అందించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నామని, తమ అవుట్ డోర్ ఇన్స్పెక్షన్లలో వాటిపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఎక్కడైనా చట్ట ప్రకారం తీసుకోవాల్సిన ట్రేడ్ లైసెన్స్ లేకుండా గుర్తిస్తే వారితో పాటు సంబందిత శానిటేషన్ కార్యదర్శి, ఇన్స్పెక్టర్లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఈ నెలాఖరులోపు చెల్లించాలని, లేకుంటే మార్చి 1వ తేదీ నుండి బకాయిలపై 25 శాతం అపరాధ రుసుం విధించబడుతుందని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులను ఒక్క రోజులోనే పరిష్కరించండి

గుంటూరు ఫిబ్రవరి 2 (లక్ష్యం న్యూస్)

నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, కాల్ సెంటర్ కి అందే ఫిర్యాదులను కేటగిరిలుగా వేరు చేసి ఒక్కరోజులోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పరిష్కారంకు జాప్యం జరిగితే తగిన వివరాలను అర్జీదారులకు తెలియచేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా తొలుత ఆధార్ సీడింగ్, జిఆర్పి సేవల కోసం అనేక రోజుల నుండి అర్జీలు ఇస్తున్నామని అరుణ (సాయిబాబానగర్), పద్మావతి (గోరంట్ల), రమేష్ (గుండారావుపేట) కమిషనర్ దృష్టికి తీసుకురాగా తక్షణం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, సదరు అర్జీదారుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అర్జీదారులు కమిషనర్ దృష్టికి సమస్య రాగానే పరిష్కారం అవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో అందాల్సిన సేవల గూర్చి జిఎంసికి ఎవరైనా ప్రజలు వస్తే సంబందిత సచివాలయ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ తో పాటు, ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలకు




సంబంధించిన ఆర్జీల పరిష్కారం చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు.అనంతరం ప్రజల నుండి అర్జీలు తీసుకొని మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారం తూతూ మంత్రంగా చేస్తే సహించబోమని, ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీ అందిన 24 గంటల్లోగా పరిశీలించి, పరిష్కారం చేయాలని, చేయలేకుంటే తగు వివరాలతో ఫిర్యాదికి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, జీరో బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా 63 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 20, ఇంజినీరింగ్ విభాగం 25, రెవెన్యూ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 5, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# దివంగత వాసం నాగేశ్వరరావుకు ఘన నివాళులు



**తిరువూరు, ఫిబ్రవరి: 2 (లక్ష్యం ప్రతినిధి )**

తిరువూరు పట్టణ ప్రముఖులు, దివంగత వాసం నాగేశ్వరరావు గారి దశదిన కార్యక్రమాన్ని మండలంలోని రూరల్ లక్ష్మీపురం మను గార్డెన్స్‌లో సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసం నాగేశ్వరరావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తిరువూరు మండల కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సింగం శెట్టి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పి.ఏ. దద్దనాల రాంబాబు, పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, వైసీపీ ముస్లిం మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జాకీర్ భాయ్, విస్సన్నపేట మండల వైసీపీ సీనియర్ నాయకులు కోపల్లి జయకర్ తదితరులు పాల్గొన్నారు.వాసం నాగేశ్వరరావు సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకొని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# విద్యారంగానికి కేటాయించే నిధులు ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూడాలి.

**– విద్యారంగానికి నిధులు తగ్గిస్తే దేశాభివృద్ధి ఎలా సాధ్యం?**

**– ఎస్టీయు రాష్ట్రనాయకుడు పి.రమణారెడ్డి**



పి రమణారెడ్డి-ఎస్టీయు నాయకుడు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగానికి కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా, పెట్టుబడిగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధులు తగ్గించడంపై పునరాలోచించాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి కోరారు. సోమవారం కలసపాడు లో రమణారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య ద్వారా మాత్రమే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ఇప్పటికే మౌళిక వసతుల లోపం, ఉపాధ్యాయుల కొరత,దీర్ఘకాల ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు,అరకొరగా కేటాయిస్తున్న నిర్వహణ నిధులు తదితరాలపై ఈ బడ్జెట్ తగ్గింపులు మరింత ప్రభావం చూపుతాయన్నారు.నాణ్యమైన విద్య ప్రతి పౌరుని హక్కు కాగా,దాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వమే విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం సమంజసంకాదన్నారు.విద్యపై పెట్టుబడి పెట్టడం అంటే దేశ అభివృద్ధిపై పెట్టుబడి పెట్టడమేనని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి. విద్యకు 6 శాతానికి పైగా నిధులు కేటాయించాలన్న కొఠారి కమిషన్ సూచనలను కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కేవలం మూడు శాతం కంటే తక్కువగా నిధులు కేటాయించడం సరికాదన్నారు. అమెరికా,ఇంగ్లాండ్,స్విట్జర్లాండ్,నార్వే తదితర దేశాలు తమ బడ్జెట్లలో విద్యారంగానికి ఆరు శాతానికి పైగా నిధులు కేటాయిస్తూ, ప్రాముఖ్యతనిస్తున్నాయన్నారు. అదేవిధంగా వేతన జీవులకు ఈ బడ్జెట్ ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదన్నారు. స్లాబులు పెంచడం,స్టాండర్డ్ డిడక్షన్ పెంచుతారని లక్షలాదిమంది పెట్టుకున్న ఆశలు అడియాశలు చేశారన్నారు. కావున అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగానికి కేటాయింపులను తక్షణమే పెంచి, ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల యందలి మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ నియామకాలు, పరిశోధన రంగాలకు సరిపడ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# చల్లపల్లిలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సమావేశం

**- క్యాబినెట్ సమావేశానికి ఆతిధ్యం కల్పించిన చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని**

**చల్లపల్లి : జనవరి 2 లక్ష్యం న్యూస్**

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ 316డి క్యాబినెట్ సమావేశం చల్లపల్లి స్వగృహ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వివిపిఎస్.ఆంజనేయులు మాట్లాడుతూ, ఫిబ్రవరి 6వ తేదీన లయన్స్ క్లబ్ 25వ సేవా మహోత్సవం విజయవాడ పోరంకిలోని సేవాభవన్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవామహోత్సవంలో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదవర్గాలకు చేయూత అందించనున్నట్లు చెప్పారు. మహిళలకు కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్ చైర్లు రైతులకు పవర్ స్ప్రేయర్లు ఇలా అనేక యంత్రపరికరాలనుపేద కుటుంబాలకు ఉపయోగపడేలా అందచేయనున్నట్లు వివరించారు. లయన్స్ క్లబ్ కు చెందిన జాతీయ, రాష్ట్రీయ ముఖ్యనేతలు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా ప్రగతిని, సేవాకార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించారు.చల్లపల్లి లయన్స్ క్లబ్




అధ్యక్షుడు ముమ్మనేని నాని జిల్లా క్యాబినెట్ సమావేశానికి ఆతిధ్యం అందించటంతో క్యాబినెట్ బృందం నానిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ ఎన్.వివి. ప్రసాద్, రెండవ గవర్నర్ శ్రీనివాసరెడ్డి, మాజీ గవర్నర్ గద్దె శేషగిరి, మల్లిపుల్ కౌన్సిల్ చైర్మన్ దామెర్ల శ్రీశాంతి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కార్యదర్శి ఎం.చక్రధర్, కోశాధికారి ఆర్. శ్రీలక్ష్మి, చల్లపల్లి క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నానిలు ప్రసంగించారు. క్లబ్ రీజియన్ చైర్ పర్సన్లు, జోన్ చైర్ పర్సన్లు, డిస్ట్రిక్ట్ కమిటీ చైర్ పర్సన్లు, చల్లపల్లి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా**





**మచిలీపట్నం జనవరి 2 లక్ష్యం న్యూస్**

సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక-------మీకోసం కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, మెప్మా పీడీ సాయిబాబు, కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 154 అర్జీలు అందాయి అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:బంటుమిల్లి మండలం అర్ధమూరు పంచాయతీ శివారు సాయి నగర్ లో తాము 6 కుటుంబాలు వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని, గత్యంతరం లేక దూరంగా ఉన్నా విద్యుత్ స్తంభాల నుంచి సర్వీసులు తీసుకొని కర్రలపై వైర్లు కట్టుకొని విద్యుత్ సర్వీసు తీసుకున్నామని, గాలివానలకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, సాయి నగర్ చర్చి పక్క వీధిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ కొండయ్య, నాగమణి, బి అంకయ్య, బీ వరలక్ష్మి, నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు అర్జీ అందజేశారు.దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలు పొందడానికి వారు చాలా బాధలు పడుతున్నారని రాష్ట్రంలోని దివ్యాంగుల నుండి భారతీయ జనతా పార్టీకి పలు ఫిర్యాదులు అందాయని, కోరుకుంటూ దివ్యాంగులకు సులభంగా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని బిజెపి నాయకులు కూనపురెడ్డి శ్రీనివాసరావు, ఆంజనేయులు, నరసింహారావు అర్జీ అందజేశారు. గుడ్లవల్లేరు మండలం అంగులూరు గ్రామానికి చెందిన రైతులు దావులూరి ప్రసాదు, రేమల్లె ఘన కోటేశ్వరరావు, విష్ణుమూర్తి, మామిళ్ళ బాబురావు అర్జీ అందజేస్తూ తమ చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు ఎల్పీ నెంబర్ 1731 , 1732 , 1751, 1733 లో గల సుమారు 27 ఎకరాల వ్యవసాయ భూమిని చేపల చెరువుగా మార్చుటకు ఆ రైతులు మత్స్యశాఖ ఉన్నతాధికారులను అనుమతి కోరి ఉన్నారని, ఈ విషయమై గ్రామపంచాయతీ వారు అభ్యంతరాలు కోరగా తాము అభ్యంతరం ఉన్నట్లు అర్జీ ఇచ్చామని, ఈ చేపల చెరువు వలన తమ గ్రామంలో వ్యవసాయ భూముల సారమంతా పోతుందని, ముఖ్యంగా గ్రామ తాగునీరు కలుషితమై గ్రామ మనుగడకు దెబ్బతీస్తుందని, చేపల చెరువు అనుమతులు తిరస్కరించాలని కోరారు.పమిడిముక్కల మండలం తాడంకి గ్రామానికి చెందిన రైస్ మిల్లర్ వెంకట రమేష్ మాట్లాడుతూ ఏ సి ఎఫ్ న్యూస్ పేరుతో ఒకతను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామ శివారు ఎన్టీఆర్ కాలనీ వాసులు కే వెంకటేశ్వర్రావు, కాగిత నాంచారయ్య, ఎం ప్రవల్లిక, కే నాగ ఆదిశేషు మాట్లాడుతూ తాము 60 కుటుంబాలు కూలి చేసుకుని జీవించే వారమని, తమ కాలనీ లో శ్రీ మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు నిర్మించి ఉన్నారని ,రైస్ మిల్లు స్థాయిని పెంచి డ్రైయర్ ను బిగించడంతో తమ ఇళ్లల్లోకి విపరీతంగా దుమ్ము లోపలికి వచ్చి తీవ్ర అసౌకర్యం ముఖ్యంగా పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నామని, దీంతో ఒకరు చనిపోవడం కూడా జరిగిందని ముగ్గురికి ఊపిరితిత్తుల శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, పక్కనే ఉన్న మంచినీళ్లు చెరువు కూడా కలుషితం అవుతుందని, రహదారులు చెట్లు, ధూళితో నిండిపోతున్నాయని ఫిర్యాదు చేస్తూ ఆ డ్రైయర్ కోసం ట్రాన్స్ఫర్మర్ స్థాయిని పెంచారని ఓవర్ లోడ్ కారణంగా 10 రోజులకు ఒకసారి ట్రాన్స్ఫర్మర్లు పెద్ద పెద్ద శబ్దాలతో పేలుతుందని, తాము భయభ్రాంతులకు గురవుతున్నామని, అంతేకాకుండా ఇళ్లల్లో విద్యుత్తు కూడా పోయి ఇబ్బంది పడుతున్నామని, ఆ డ్రైయర్ ట్రాన్స్ఫరం ను తొలగించి ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ అర్జీ అందజేశారు.గత సంవత్సరం సంభవించిన మోంత తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇప్పటివరకు ప్రభుత్వం రైతులకు కౌలు రైతులకు ఇవ్వలేదని, సార్వ పంట హమాలీ చార్జీలు ఇప్పించాలని, గత 2020 సంవత్సరంలో ఏప్రిల్ మాసంలో కురిసిన భారీ వర్షాలకు బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో ప్రభుత్వం 4524 మంది రైతులకు దాదాపు 3.36 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించిందని, అయినా ఇప్పటివరకు సంబంధిత రైతులకు ఇవ్వలేదని ఈ విషయాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి రంగారావు అర్జీ అందజేశారు.

# పీజీ హాస్టల్‌లో ల్యాప్‌టాప్ చోరీల గుట్టురట్టు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 02 (లక్ష్యం ప్రతినిధి)**

దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బహదూర్‌పల్లి ప్రాంతంలో పీజీ హాస్టళ్లను లక్ష్యంగా చేసుకుని జరిగిన వరుస ల్యాప్‌టాప్ దొంగతనాల కేసును ఛేదించినట్లు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, మొత్తం ఏడు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే.. బహదూర్‌పల్లి లోని ఓ పీజీ హాస్టల్‌లో జనవరి 24వ తేదీ తెల్లవారుజామున చోరీ జరగగా, రెండు ల్యాప్‌టాప్‌లు అపహరణకు గురయ్యాయి. అదే ప్రాంతంలో జనవరి 26వ తేదీ తెల్లవారుజామున మరోసారి పీజీ హాస్టల్‌లోని వివిధ గదుల నుంచి మొత్తం ఏడు ల్యాప్‌టాప్‌లు దొంగిలించబడ్డాయి. ఈ ఘటనలపై దుండిగల్ పోలీస్



స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.దర్యాప్తులో భాగంగా, దుండిగల్ పోలీస్ స్టేషన్ క్రైం టీం ఈ రోజు సాయంత్రం 7 గంటల సమయంలో బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడే చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, రిసీవర్ వద్ద నుంచి ఐదు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గంగనమోని అన్వేష్ కుమార్ (20)ను, రిసీవర్‌గా మయూర్ అశోల్ మేవాడా (46)ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌ల మొత్తం విలువ సుమారు ?.3.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

# పవన్ అంకుల్ ,నా తల్లిని నిర్బంధం నుంచి కాపాడండి. -జిల్లా ఎస్పీకి బాలుడి విన్నకోలు

**గుంటూరు ఫిబ్రవరి 2 (లక్ష్యం న్యూస్)**

పవన్ కళ్యాణ్ అంకుల్, మాది పెద్దనారిందిపాడు మండలం వరగాని గ్రామం. మా అమ్మకు, మా నాన్నతో పదేళ్ల క్రితం వివాహమైంది. నేను పుట్టిన తర్వాత, మా నాన్న నాకుఊహ తెలియకుండానే చనిపోయాడని తెలిసింది. ఎందుకు చనిపోయాడని కనుక్కుంటేకొంతమంది, ఉరివేసుకొని చనిపోయాడు అన్నారు. మరి కొంతమంది గుండెపోటుతో మరణించాడు అని అన్నారు.ఏది నిజమో, ఏమైందో నాకు తెలియదు. ఇప్పుడు మా అమ్మ,,మా అమ్మ మ ఇంటిలో ఉంటూ రిలయన్స్ మాల్ట్ లో పనిచేస్తూ మా అమ్మమ్మతో కలిసి మా ఊర్లోనే నివసిస్తుంది .అయితే గత కొంతకాలంగా రిలయన్స్ కంపెనీలో పని చేస్తూ అనంతరం మానేసి ఊర్లోనే ఒక 60 సంవత్సరాల వ్యక్తి ఇంటిలోకి వెళ్లిపోయింది. ఆ విషయం తెలిసి మా అమ్మమ్మ ,నేను వెళితే ఆయన లోపలికి కూడా రానీయట్లేదు..పైగా తమను వస్తే ఊరుకోమంటూ దౌర్జన్యం చేసి బెదిరించి గెంటి వేస్తున్నారు. మాయ మాటలతో మా అమ్మని ప్రలోభ పెట్టి మాకు దూరం చేసిన ఆ వ్యక్తి నిర్బంధము నుండి నా తల్లిని కాపాడండి సార్, పవన్ కళ్యాణ్ అంకుల్. మిమ్మల్ని కలిసి నా బాధ చెప్పుకునే అవకాశం,సమయం నాకు ఇవ్వండి నేను చిన్నపిల్లోడిని కదా అని పట్టించుకోకుండా ఊరుకోకండి . నాకు తండ్రి లేదు. కనీసం తల్లి కోసం నేను పరితపిస్తున్నాను. నా అమ్మమ్మ కూడా చాలా బాధపడుతుంది. ఆ వ్యక్తి నిర్బంధించి మా అమ్మని మాకు దూరం చేశాడు. కాబట్టి నా కన్నతల్లిని కాపాడి మా చెంతకు చేర్చాలని కోరుతున్నాను. అనిడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విన్నవించుకున్నాడు. బాలుడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తన అమ్మమ్మతో కలిసి వచ్చాడు. తమ ఫిర్యాదును జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు అందించాడు. ఈ సందర్భంగా తన మనోవేదనను, బాధను మీడియాతో బాలుడు శ్రావణ్ కుమార్ పంచుకున్నారు. తన అమ్మమ్మ ఎర్రగోపుల కుమారితో కలిసి మాట్లాడారు. తన తల్లిని తమ ఇంటి చెంతకు చేర్చాలని పోలీసులను అభ్యర్థించాడు. ఇప్పటికే పెద్దలు, పోలీసుల చుట్టూతిరిగిన ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయాడు.జరుడా ఎస్పీ తో



పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సార్ అంకులైనా జోక్యం చేసుకొని నా తన తల్లిని ఆక్కున చేర్చాలని, నిర్బంధం నుంచి కాపాడాలనిబాలుడు శ్రావణ కుమార్, అమ్మమ్మ కుమారి వేడుకున్నారూ.

# వైభవంగా శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి గ్రామోత్సవం



చల్లపల్లి : (లక్ష్యం న్యూస్)

శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి గ్రామోత్సవం ఆదివారం రాత్రి చల్లపల్లి పురవీధుల్లో వైభవంగా జరిగింది. శ్రీచక్రస్థిత అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామివారి కళ్యాణోత్సవం కన్నులపండువగా జరుగ్గా, కళ్యాణం పూర్తిచేసుకున్న కళ్యాణమూర్తులను నందివాహనంపై పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల శతానందశాస్త్రి, అరుణ్ శర్మలు పూజలు చేశారు. భక్తులు స్వామివారికి హారతులు, టెం కాయలు సమర్పించారు.

# బెదిరింపులకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

**- తిరువూరు పోలీసులు విజ్ఞప్తి..**

**తిరువూరు,ఫిబ్రవరి :2 (లక్ష్యం ప్రతినిధి)**

తిరువూరు తంగేళ్ల బీడుకు చెందిన కనపర్తి రేణుక అనే మహిళ, అమ్మాయిల ఫోటోలను ఎరగా చూపించి కే. మాధవరావు అనే వ్యక్తిని తన ఇంటికి పిలిపించుకుని, ఇంట్లోకి తీసుకెళ్లి తలుపులు మూసివేసి అతని వద్ద నుండి ఒక ఉంగరం మరియు రూ.5,000/- నగదును బలవంతంగా లాక్కున్నట్లు, అంతేకాకుండా అతనిపై పోలీస్ స్టేషన్‌లో రేప్ కేసు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరిస్తూ రూ.2,00,000/- డిమాండ్ చేసినట్లు 31.01.2026 తేదీన తిరువూరు పోలీసులకు ఫిర్యాదు అందింది.శ్రీ వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్, విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు, శ్రీ బి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విజయవాడ రూరల్ గారి సూచనలతో, శ్రీ వై. ప్రసాదరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్




పోలీస్, మైలవరం గారి పర్యవేక్షణలో, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. గిరిబాబు గారి నేతృత్వంలో ఎస్ఐలు శాతకర్ణి మరియు రాజు గార్లు సత్వర దర్యాప్తు నిర్వహించారు.దర్యాప్తులో నిందితురాలు కనపర్తి రేణుక మరొక వ్యక్తి సహాయముతో ఈ నేరానికి పాల్పడ్డట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలో నిందితురాలిని, ఆమెకు సహకరించిన వ్యక్తిని ఈ రోజు అనగా 02.02.2026 తేదీన గౌరవనీయ న్యాయస్థానంలో రిమాండ్ నిమిత్తం హాజరుపరచగా, న్యాయస్థానం వారిద్దరికీ 15 రోజుల రిమాండ్ విధించింది.ప్రజలు ఇలాంటి మోసాలు, బెదిరింపులకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తిరువూరు పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్ర అభివృద్ధికి ఊతం: యాగంటి



మాచర్ల లక్ష్యం ప్రతినిధి :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ఉందని మాజీ మార్కెట్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పోలవరం ప్రాజెక్టుకు రూ.3320 కోట్లు, అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.1128 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో రోడ్లు, త్రాగునీరు, వ్యవసాయ రంగాలకు కూడా భారీ నిధులు కేటాయించారని చెప్పారు. పల్నాడు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో వరికాపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్వోదయ పథకంలో చేర్చబడిందని, దీని ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు సాగునీరు, పల్నాడు ప్రజలకు త్రాగునీరు అందుతుందని పేర్కొన్నారు. అమృత పథకం ద్వారా మాచర్ల నియోజకవర్గంలో ఇంటింటికి త్రాగునీటి సౌకర్యం త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

# 9వ వార్డులో సీసీ రోడ్లు పనులకు ప్రారంభం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణంలోని 9వ వార్డు కోడెల శివప్రసాద్ కాలనీలో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులలను మొదలు పెట్టారు. సోమవారం మునిసిపల్ చైర్మన్ మదర్ సాహెబ్ ,మునిసిపల్ కమిషనర్ వేణు బాబు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావులు, మద్దెగపు పెదవెంకట్రామిరెడ్డి, గురవారెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరై రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో ఈ అభివృద్ధి పనులు ప్రారంభించామని, ప్రజలకు మెరుగైన మౌళిక కల్పన లక్ష్యంగా సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులకు ఆనందం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

ఈ కార్యక్రమంలో భవాని ప్రసాద్, శివ శంకర్ నాయక్, డేవిడ్ రాజు, సంబంధిత బూత్ ఇంచార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణాన్ని భంగం చేస్తున్న వైసిపి :

**పుడా చైర్మన్ మధుబాబు**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని భంగం చేసేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు వైసీపీ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. కులాలు, మతాల మధ్య విభేదాలు రేకెత్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో రాజకీయాలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చినా వైసీపీ నాయకుల వైఖరిలో మార్పు లేదని మండిపడ్డారు. ప్రజలు వైసీపీని కేవలం 11 స్థానాలకు పరిమితం చేసినప్పటికీ నాయకులకు బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు. వైసీపీ కుట్రలకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమన్వయం పాటిస్తూ, ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.



పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని మాచర్ల టౌన్‌లో రోడ్డు వైండింగ్ పనులు నిర్వహించనున్న నేపథ్యంలో రేపు మంగళవారం విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఓఎస్డి) ఏ. రామయ్య సోమవారం తెలిపారు. మాచర్ల టౌన్‌లోని 33/11 కెవి శుద్ధగుంటల సబ్ స్టేషన్ పరిధిలో రోడ్డు వైండింగ్ పనులు జరుగనున్నందున, ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కెవి టౌన్-2 ఫీడర్, 11 కెవి ఇండస్ట్రియల్ ఫీడర్లకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నెహ్రూ నగర్ ఫస్ట్ లైన్, నెహ్రూ నగర్ సెకండ్ లైన్, కోర్టు ఏరియా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని రామయ్య కోరారు.

## బాపట్ల సేవా సేతుకు అనూహ్య స్పందన - కలెక్టర్




**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 2 లక్ష్యం న్యూస్:**
పీ--4 స్ఫూర్తితో రూపొందించిన బాపట్ల సేవా సేతు యాప్ కు తొలిరోజే మంచి స్పందన లభించిందనిజిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలను తొలగించేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పీ--4 స్ఫూర్తితో దాతలను, వసతి గృహాలను అనుసంధానించే లక్ష్యంతో రూపొందించిన 'బాపట్ల సేవా సేతు పోర్టల్‌కు మంచి స్పందన లభిస్తోంది. కలెక్టర్ పిలుపునకు స్పందించిన చీరాల కృతి ఫౌండేషన్ వారు సోమవారం జిల్లాలోని రెండు విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు చేయూతనందించారు. చీరాల మండలం ఈపురుపాలెం పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల కోసం 16 కుర్చీలను అందజేయగా, పర్చూరు మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర వసతి గృహంలో విద్యార్థుల కోసం 47 బకెట్లు, మగ్గులను పంపిణీ చేశారు. వసతి గృహాల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన కృతి ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్వని బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ ప్రతినిధులు ఉడత చంద్రశేఖర్, టి. ఝాన్సీ కళ, మలిపెద్ది వీరబాబు, వాలంటీర్ బొమ్మిరెడ్డి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఉత్తరం ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కీ పంపడం జరిగింది.

## తెలుగు యువత గుగులోతు రమేష్ నాయక్

ఎ కొండూరు, ఫిబ్రవరి: 2( లక్ష్యం ప్రతినిధి )
ఎన్‌టీఆర్ జిల్లా పరిపాలన ద్వారా ప్రారంభించబడిన లిలిరెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలిలి భూసంబంధిత మరియు రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కారం అందించే దిశగా ఒక ప్రశంసనీయమైన చర్యగా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతూ, ఎంతోమంది ప్రజలకు ప్రత్యక్షంగా లాభం చేకూర్చుతున్నందుకు మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.పై కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని, లిలిఎ.కొండూరు మండలంలో ఒక ప్రత్యేక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్నిలిలి ఏదైనా ఒక సోమవారం లేదా మీకు అనుకూలమైన మరే ఇతర రోజున నిర్వహించవలసిందిగా వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.ఎ.కొండూరు మండలంలో సుమారు లిలి21 గిరిజన తండాలులిలి ఉండగా, వీటిలో ప్రధానంగా లిలిసుగాలి (లంబాడి) గిరిజనులులిలి నివసిస్తున్నారు. వీరిలో చాలామంది నిరక్షరాస్యులు కాగా, జిల్లా కేంద్రంలో జరుగుతున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల, తరచూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావడం వారికి సాధ్యపడటం లేదు.అలాగే, ఎ.కొండూరు మండలంలో కింది విధమైన అనేక భూసంబంధిత సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి:
అడంగల్ రికార్డులలో పొరపాట్లు
రీసర్వే సంబంధిత సమస్యలు
జాయింటÙ LPM వివాదాలు
ఫ్రీ-లైన్ పిటిషన్లు 22-ూా నిషేధిత జాబితా నుండి పట్టా భూముల తొలగింపు ఆక్రమణలు ఇళ్ల స్థల పట్టాలు భూసేకరణకు సంబంధించిన ఫిర్యాదులుఈ నేపథ్యంలో, మండల స్థాయిలో ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తే గిరిజన ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగి, లిలిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమం మరియు సమగ్ర పరిపాలన లక్ష్యాలకులిలి అనుగుణంగా ఉంటుంది.
ఎ.కొండూరు మండలంలోని తండాల జాబితా :1. రేపుడి తండా 2. కుమరికుంట్ల తండా 3. మిట్టియ తండా 4. బానవత్ తండా 5. చింగ్లా పల్తియా తండా 6. ఎల్‌ఐజి కాలనీ తండా 7. మాధవరం తండా 8. ఎ.కొండూరు తండా 9. చైతన్య నగర్ తండా
10. మంత్రియా తండా 11. గొల్లమండల తండా 12. దిప్లా నగర్ తండా 13 . మాన్సింగ్ తండా
14. కేశ్య తండా 15. గామ్య తండా 16. పెద్ద తండా 17. వెంకట తండా 18. గోపాలపురం తండా
19. వల్లంపట్ల తండా, మొదలైనవి అందువల్ల, గౌరవనీయులైన మీరు లిలిప్రత్యేక సందర్భంగా ఎ.కొండూరు మండలంలో ఒక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగాలిలి వినమ్రంగా కోరుతున్నాను. ఇది గిరిజన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండి, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు పరిష్కారం కలిగిస్తుంది.ఈ విషయంలో మీ దయాపూర్వక పరిశీలనకు ముందుగానే కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## టీవీ టెక్నీషియన్స్ ఉమ్మడి కృష్ణాజిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎమ్ ఏ పాషా



**ఫిబ్రవరి 2 విజయవాడ లక్ష్యంన్యూస్**
మరల నందిగామ నుండి రెండవ సారి కూడా ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎన్నికైన M.A.పాషాఈ రోజు విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎలక్షన్ లో M. A. పాషా ను రెండవ సారి కూడా ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ గా ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేట్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి గారు, విజయవాడ, గుడివాడ, మచలీపట్నం,తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ టీవీ టెక్నీషియన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా M. A. పాషా మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా లో ఉన్న ప్రతీ టీవీ టెక్నీషియన్ శ్రేయస్సు కోసం నిరంతరం ఎప్పటివలే పాటుపడతానని హామీ ఇచ్చారు

# భారతదేశంలో అత్యధిక సభ్యులు గల ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీ ... వల్లూరి జయప్రకాశ్



**గుంటూరు సిటీ:ఫిబ్రవరీ 2(లక్ష్యంన్యూస్)**
జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ సమక్షంలో తూర్పు నియోజకవర్గం పాత గుంటూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఉపాధ్యక్షులుగా హోంగార్డ్స్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా వివిధ బాధ్యతలు నిర్వర్తించిన రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి తనఅనుచరులతో బిజెపిలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు అదేవిధంగా నల్లపాడుకు చెందిన హబీబున్నీసా కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. లిఈసందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూలి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని తద్వారా ఎక్కువ మంది పార్టీకి ఆకర్షితులయ్యే విధంగా పనిచేసి వారిని పార్టీలో చేరే విధంగా కృషిచేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూలి భారతదేశంలో అత్యధిక సభ్యులు గల ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీ అని ఈ పార్టీలో ఒకసారి కండువా కప్పుకొని పార్టీలో చేరితే వారి ఒళ్లంతా పులకరించి పోతుందని దేశం కోసం ధర్మం కోసం మన వంతు ఏదైనా చేయాలని కార్యకర్తలకు అనిపిస్తుందని ఒకసారి పార్టీలో చేరితే జీవితాంతం ఈ పార్టీలోనే కొనసాగాలి అనిపిస్తుందని ముఖ్యంగా భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఎన్నో ఆకర్షణీయమైన పథకాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు అందుతున్నాయని, మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కన్న కలలను మోడీ ద్వారా ఫలితాలు వస్తున్నాయని ఇటువంటి పార్టీలో మీరంతా చేరటం ఎంతో గర్వకారణంఅనిఅన్నారునూతనంగా చేరిన రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలనకు ఆకర్షితులై నేను పార్టీలో చేరానన్నారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కెవి సుబ్బారావురాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ భజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ శ్రావణకుమారిఉపాధ్యక్షులు విమలాదేవి కార్యదర్శులు నారాయణరెడ్డి శివయ్య కుందూరు నాగేశ్వరరావు పలువురు మోర్చా అధ్యక్షులు మండల అధ్యక్షులు, మరియు రావూరు చంద్రశేఖర్ రావూరు సుబ్రహ్మణ్యం బదే సుబ్బారెడ్డి దీక్షితులు జొన్నాభట్ల మురళీకృష్ణ వీరవల్లి మాల్యాద్రి జనసేన జిల్లా సెక్రటరీ పుల్లాభట్ల ఫణి కుమార్ శర్మ దాసరి శ్రీనివాసరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భావవ్యక్తీకరణ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న మాజీమంత్రులు.

**- కల్తీ నెయ్యి ఉదంతాన్ని పక్కదోవ పట్టించడానికే కుట్రలు.**
**- జోగి నోటి దూల వల్లే కార్యకర్తలు సహనం కోల్పోయారు.**
**- ఇకనైనా జోగి భాష మార్చుకుని హుందాగా ప్రవర్తిస్తే మంచిది.**
**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**
**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, ఫిబ్రవరి: 2 ( లక్ష్యం ప్రతినిధి )**




ప్రజాస్వామ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను మాజీమంత్రులు దుర్వినియోగం చేస్తున్నారని, కల్తీ నెయ్యి ఉదంతాన్ని పక్కదోవ పట్టించడానికే తీవ్ర అసభ్యకర పదజాలం, జుగుప్సాకర మాటలతో కుట్రలు పన్ని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు . పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యులు వారి కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరులు సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ "రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజల మనోభావాలు దెబ్బతీసేందుకు అసభ్యకరమైన పదజాలం వాడుతున్నారు. దీని కారణంగా గుంటూరు, ఇబ్రహీంపట్నంలో ఘటనలు చోటుచేసుకున్నాయి.జోగి రమేష్ కల్తీమద్యం కేసులో అరెస్టు అయ్యి 83 రోజుల పాటు జైల్లో ఉండి తన బుద్ధి మార్చుకోలేదు. పోలీసు అధికారులపై అనుచిత వ్యాఖ్యలతో పాటు సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ గారిపై కించపరిచే విధంగా మాట్లాడాడు.ఇబ్రహీంపట్నంలో సీఎం చంద్రబాబు నారా లోకేష్ గారిపై మాటకు ముందు అతని దురలవాటులో భాగంగా ఏరా, పోరా..అని మాట్లాడాడు. భారతదేశంలోని సీనియర్ రాజకీయ నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరు. ఏపీలో ఎక్కవకాలం పాటు చంద్రబాబు గారు సీఎంగా పనిచేశారు.సీఎం చంద్రబాబు పేరును ప్రస్తావిస్తూ నువ్వు దుర్గగుడికి రా.., లేదా నేను మీ ఇంటికి వస్తాను, నువ్వు మా ఇంటికి రా..అంటూ సవాళ్లు విసురుతున్నాడు. జోగి రమేష్ ఒక అసాంఘిక వ్యక్తి. ఇతని భాష ప్రజాస్వామ్య మనుగడకే ప్రశ్నార్థకం.జోగి రమేష్ భాష వల్లనే ఇటువంటి పరిస్థితి తెచ్చుకున్నాడు.అనవసరంగా లేని పోని వివాదాలు తెచ్చుకుని, అతి తెలివి ప్రదర్శిస్తున్నాడు.
జోగి రమేష్ ఇంటిపైకి వెళ్ళాలనే ఉద్దేశ్యం ఎవరికీ లేదు. అతను మాట్లాడిన భాష కారణంగానే కార్యకర్తలు అసహనానికి గురై కొందరు దాడికి ప్రయత్నించారు. ఇదే సందర్భంలో పోలీసులు, కూటమి నాయకులు చాలావరకు జరగాల్సిన పెద్ద నష్టాన్ని నివారించారు.వ్యక్తిగత దూషణ చేయటం, బూతులు తిట్టడాన్ని వైసీపీ అధినాయకత్వం ప్రోత్సహిస్తుంది. కానీ కూటమి ప్రభుత్వం తప్పు చేస్తే వారు ఎవరైనా సహించదు. ఇబ్రహీంపట్నం ఘటనపై హోంమంత్రి ప్రభుత్వ పెద్దలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.వైసీపీ బూతులు తిట్టడాన్ని ప్రోత్సహిస్తోంది కాబట్టే వైకాపా నాయకులు బరి తెగించి మాట్లాడుతున్నారు. ప్రతిపక్షంగా సద్విమర్శలు చేస్తే హుందాగా స్వీకరిస్తాం. కానీ దుర్భాషలు ఆడటం, దిగజారి మాట్లాడటం వద్దు. దయచేసి ఇది మంచి పద్ధతి కాదు.జోగి రమేష్ బడుగు బలహీన వర్గాల ప్రతినిధి అని చెప్పుకుంటూ బాగా రెచ్చిపోయి మాట్లాడుతున్నాడు. తెగిడిసినోడు వీధికి పెద్ద అయితే, బరి తెగించినవాడు ఊరికి పెద్ద అయితే, ఇడిసేసినోడు జిల్లాకు పెద్ద అన్న చందంగా జోగి పరిస్థితి మారింది. కృష్ణాజిల్లాలో ఎందరో మహానుభావులు పని చేశారు. 83 రోజులు జోగి జైలులో ఉంటే మైలవరం నియోజకవర్గం ఎంతో ప్రశాంతంగా ఉంది. మేము ఎన్నో కార్యక్రమలు చేసినా అంతా సవ్యంగానే నడిచింది. ఎక్కడా అనవసరంగా విమర్శలు చేయలేదు.ఏపీలో 175 నియోజకవర్గాల్లో మాదిరిగానే మైలవరం నియోజకవర్గంలో కూడా ప్రతిపక్ష పార్టీల కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. కానీ ప్రతి దాంట్లో కూడా జోగి రమేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టారీతిన ప్రవర్తిస్తే ఇక్కడ ఎవరు చూస్తూ ఊరుకోరు.జోగి తరహాలో దిగజారి మేము మాట్లాడలేక పోతున్నాం. ఇది ఒక్కటే మా బలహీనత. మా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రకమైన భాషకు అంగీకరించడం లేదు. సీఎం చంద్రబాబు మాకు సంస్కార వంతమైన రాజకీయాలు నేర్పారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడిన పార్టీ.జోగి రమేష్ ఇకపై ఏ రోజున చంద్రబాబు గారి గురించి అమర్యాదగా మాట్లాడితే అదే రోజున మేము కూడా జగన్మోహన్ రెడ్డి గారి గురించి కూడా అలాగే స్పందిస్తాం.జోగి రమేష్ సమాజంలో భిన్నమైన అదుపుతప్పిన పదవీకాంక్షతో కూడిన వ్యక్తి. జోగికి ఏ ఆపద వచ్చినా అతని నోటి దూల వల్లే. ఒకవేళ ఇతనికి గౌరవ మర్యాదలు లభించినా అతని నోటి వల్లే.జోగి రమేష్ కు ఉన్న కీర్తిని గురించి ప్రజలను ప్రశ్నిస్తే అతను తలదించుకోవాల్సి వస్తుంది. ఆరేయ్, ఒరేయ్, ఏరా అంటూ ఎన్ని సార్లు జోగి అమర్యాదగా మాట్లాడాడో ప్రజలందరూ చూశారు. జోగి భాష వల్ల ప్రజలు సహనం కోల్పోయి ఉగ్రరూపం దాల్చి ఇది ఎంతటి తిరుగుబాటుకు దారి తీసిందో స్వయంగా చూశారు.గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి. నీకు గౌరవం ఇస్తాం. నువ్వు కూడా అలాగే హుందాగా ప్రవర్తించాలి. ఇద్దరం సమన్వయంతో మైలవరం అభివృద్ధికి పనిచేద్దాం. కానీ భాష మార్చుకుని, దిగజారి మాట్లాడవద్దని జోగికి హితవుపలికారు.

# వెల్వడంలో మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్..

**మైలవరం ఫిబ్రవరి :2 (లక్ష్యం ప్రతినిధి)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడంలో మహాశివరాత్రి సందర్భంగా లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి పేరు మీదుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీరంకి శ్రీధర్ మాట్లాడుతూ మన వెల్వడం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ మొదటి సారి నిర్వహించడం చాలా సంతోషకారంగా ఉందన్నారుతోట తిరుపతిరావు , మాట్లాడుతూ మన కమిటీ కుర్రోళ్ళు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని నన్ను సంప్రదించగా ఈ విషయమై నేను లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కి విన్నపించగా వారు మహాశివరాత్రి సందర్భంగా మొట్టమొదటిసారిగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి దోహదపడ్డారు.మన గ్రామంలో మొట్టమొదటిసారి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది మరింత గ్రాండ్ గా నిర్వహించాలని వారు విజ్ఞప్తిచేశారు.ఈ టోర్నమెంట్ కొరకు కొంత ఆర్థిక సహాయం చేశారు.ఈ టోర్నమెంట్లో 36 టీములు పాల్గొంటున్నాయి.ఈనెల 12వ తారీకున లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ముఖ్య అతిథులుగా ప్రవాసాంధ్రుల దుంప వెంకటేశ్వరరెడ్డి, శీలం బ్రహ్మారెడ్డి , యరమల నరసింహారెడ్డి , యరమల నారాయణరెడ్డి , వీరంకి శ్రీధర్ , పాల్గొన్నారు.




# పరిశుభ్రత తాగునీరు అవశ్యం - కలెక్టర్

**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 2 లక్ష్యం న్యూస్:**
ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పనిసరి అని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశించారు.పంచాయతీల్లో ప్రతి ఇంటి నుంచి తప్పనిసరిగా చెత్త సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీ, మున్సిపల్ రంగాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీలు సెలవుల్లో ఉన్నప్పుడు పనులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయంగా మరో అధికారిని వెంటనే నియమించాలని సూచించారు.మండలాల వారిగా కనీసం 75 శాతం చెత్త సేకరణ జరగాలని, త్వరలోనే వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేమూరు మండలం పెనుమర్రు పంచాయతీలో చెత్త సేకరణ సరిగా జరగకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం కనిపిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.జిల్లాలో జలజీవన్



మిషన్ పనులను పూర్తి చేసి ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా వంద శాతం అమలు చేయాలని ఆదేశించారు. నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు.స్వామిత్వ సర్వే, ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, ట్రేడ్ లైసెన్సుల వసూళ్లలో జాప్యం తగదన్నారు. రేపల్లె పట్టణంలో ట్రేడ్ లైసెన్సుల వసూళ్లు సరిగా లేకపోవడంపై ఎంపిడివోపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం




చేశారు. కర్లపాలెం మండలంలో షాపింగ్ ట్యాక్సీల వసూళ్లు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పీఎంజేవీవై పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీపీఓ ప్రభాకర్ రావు, డీఆర్డీఏ పీడీ సింగయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ అనంతరాజు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, డిప్యూటీ ఎంపిడివోలు హైబ్రిడ్ విధానంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే ప్రత్తిపాటి

**- సూర్యచంద్రులు గతి తప్పరన్నది ఎంత నిజమో చంద్రబాబు తప్పు చేయరన్నది అంతే నిజం**
**- అధికార పొగరుతో నాడు జగన్ టీడీపీపై మోపిన నేరాభియోగాలు తప్పుడుకేసులు నేడు విచారణ సంస్థల సమగ్ర దర్యాప్తుతో పటాపంచలు అవుతున్నాయి**
**- కల్తీ నెయ్యి కేసు తనకు, తన పార్టీకి భారీ డిఫెక్ట్ అవుతుందనే జగన్ అంబటి, జోగిలను చంద్రబాబు, లోకేశ్ లపైకి ఉసిగొల్పాడు. మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,ఫిబ్రవరి -02 (లక్ష్యం న్యూస్)**

పక్కా పథకం, ప్రణాళికతో తన విద్వేష రాజకీయాల్లో భాగంగా, అధికారంలో ఉన్నానన్న పొగరుతో నాడు జగన్ టీడీపీ అధినేత చంద్రబాబు సహా, నాతోపాటు పార్టీ ప్రధాన నాయకులపై మోపిన అభియోగాలు, తప్పుడు కేసులు నిలబడవని నాడే చెప్పాం. కాలగమనంలో జగన్ కపట రాజకీయాలు దూదిపింజల్లా తేలిపోతాయని అప్పుడే ప్రజలకు తెలియచేశాం. టీడీపీ నిర్మూలనే లక్ష్యంగా, వైకాపా ప్రభుత్వం నిరాటకంగా ఐదేళ్లపాటు సాగించిన కక్షసాధింపులు, కుట్రలు నేడు విచారణ సంస్థల సమగ్రదర్యాప్తులో పటాపంచలవుతున్నాయి. స్కిల్ కేసు విచారణలో భాగంగా నాడు సిట్ చంద్రబాబు పాత్రకు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని తప్పుపట్టిన వైసీపీనేతలు నేడు ఈడీ క్లీన్ చిట్ కు ఏం వక్రభాష్యాలు చెబుతారు? చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే అన్నది జగమెరిగిన సత్యం,



సూర్యచంద్రులు గతితప్పరు అన్నది ఎంత నిజమో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పు చేయరు అన్నది అంతే నిజం.ఈ వాస్తవం గ్రహించకుండా నాడు అధికార మదంతో జగన్ తన అవినీతి మకిలను చంద్రబాబుకు ఆపాదించే ప్రయత్నం చేసి, కొరివితో తల గోక్కున్నాడు.

**కల్తీనెయ్యి కేసు ఎఫెక్ట్ తనకు డిఫెక్ట్ కాకూడదనే జగన్ అంబటి, జోగిలను ఉసిగొల్పాడు**

కుట్ర కుతంత్రాలు, విద్వేష విధ్వంసాలే కేంద్రంగా, రాష్ట్ర వినాశనమే లక్ష్యంగా జగన్ సాగిస్తున్న క్రిమినల్ పాలిటిక్స్ ను ప్రజలు ఎప్పటికీ విశ్వసించరని మరోసారి రుజువైంది. కూటమి ప్రభుత్వ సుస్థిరపాలన, సమగ్రాభివృద్ధికి అడ్డుకట్ట వేయడం పెట్టుబడులు ఆకర్షణలో రాకెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న చంద్రబాబును నిలువరించడం జగన్ తరం కాదు. కల్తీనెయ్యి వ్యవహారం ఎఫెక్ట్ తనకు, తన పార్టీకి భారీ డిఫెక్ట్ కాకూడదనే తన మురికి రాజకీయాల్లో భాగంగానే జగన్ ఉన్నపళంగా మాజీమంత్రులు అంబటి, జోగిలను చంద్రబాబు, లోకేశ్ లపైకి ఉసిగొల్పాడు. ఈ వాస్తవం ప్రజలు గ్రహించారు కనుకే టీడీపీశ్రేణుల ఆగ్రహానికి జతకలిసి, వైసీపీ శ్రేణుల కవ్వింపు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టారు.

**బడ్జెట్లో చంద్రబాబు సంకల్ప సాకారానికి మోదీ తనవంతు సహకారం అందించారు**

విజన్ -2047 లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు, ఆవిష్కరణలకు కార్యరూపమిచ్చేలా తాజా బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు జరిగాయి. హైస్పీడ్ రైల్ కారిడార్లు, తయారీ రంగాలకు ప్రోత్సాహకాలు, ఎం.ఎస్.ఎం.ఈల బలోపేతానికి సహకారం వంటి నిర్ణయాలతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చారు. బడ్జెట్లో దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మోదీ దూరదృష్టి చంద్రబాబు భవిష్యత్ సంకల్పాన్ని తప్పకుండా సాకారం చేస్తుంది. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

# ఆర్టీసీ డిపో మేనేజర్ వేణు బాబు కు ఘన సన్మానం

## - పాల్గొన్న టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి -02 (లక్ష్యం న్యూస్ )**

స్థానిక ఆర్టీసీ డిపో నూతన మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన యద్దనపూడి వేణుబాబు ని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైన కార్మిక పరిషత్ ( టి ఎన్ టి యు సి) నాయకులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వక కలిసిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు డిపో మేనేజర్తో మాట్లాడి ఆయన, కార్మికుల సమస్యలు మరియు డిపో అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు మరియు అధికారుల మధ్య సమన్వయం ఉంటేనే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కార్మిక పరిషత్ డిపో కార్యదర్శి అద్దంకి వరప్రసాదరావు అధ్యక్షులు,పావులూరు వెంకటేశ్వరరావు - టీఎన్టీయూసీ నియోజకవర్గ కార్యదర్శి,సుబ్బారావు సహాయ కార్యదర్శి,సైదా అహ్మద్ కోశాధికారి,నక్క శ్రీనివాసరావు, ఎన్టీఆర్ రమేష్ బాబు, ఆర్.ఎన్. రావురాములు నాయక్, గణపవరం సురేష్



బాబు, వెలగాల పోతురాజు ,నూతన మేనేజర్ వేణుబాబు తమను కలవడానికి వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, డిపో ప్రగతికి అందరి సహకారం కోరారు.

# ఆదానీ గ్రూప్ కు టోకరా...

హైదరాబాద్, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

వైట్కాలర్ నేరాలు రోజురోజుకూ సరికొత్త పుంతలు తొక్కుతున్నాయి. సామాన్యులను ముంచే చిన్నపాటి చీటింగ్ల నుంచి ఏకంగా అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థలనే బురిడీ కొట్టించే స్థాయికి నేరగాళ్లు ఎదిగారు. తాజాగా ఆదానీ గ్రూప్కు చెందిన ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ ఏసీసీ లిమిడెట్ను టార్గెట్ చేస్తూ జరిగిన ఒక భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కేవలం నకిలీ పత్రాలతో ఒక సినిమా లెవల్లో ప్లాన్ చేసి, సుమారు రెండు కోట్ల విలువైన సిమెంట్ను కాజేసిన ఈ ఘటన ఇప్పుడు పారిశ్రామిక వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది.లక్కీ భాస్కర్ సినిమాలో బ్యాంకింగ్ లొసుగులను వాడుకుని ఎలా మోసాలు పాల్పడతారో చూశాం. సరిగా అదే తరహాలో బ్యాంక్ గ్యారంటీ అనే ఆయుధాన్ని వాడుకొని నిందితులు అదానీ గ్రూప్కు భారీ కుచ్చు టోపీ వేశారు.హైదరాబాద్లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వివరాల ప్రకారం జేపీ ఇన్ఫ్రా అండ్ ఇంజనీరింగ్ అనే సంస్థ యజమాని జ ప్రకాష్ ఇన్నార్తి , అతని సహచరుడు మన్మోహన్ కలిసి ఈ కుట్రకు తెరలేపారు. వీరు పంజాబ్ నేషనల్ బ్యాంకు పేరుతో ఒక నకిలీ బ్యాంకు గ్యారంటీ పత్రాన్ని సృష్టించారు. ఈ పత్రం విలువ అక్షరాల 2 కోట్లు. ఈ నకిలీ బ్యాంకు గ్యారంటీని అసలైనదిగా నమ్మించి, నిందితులు ఏసీసీ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్ సంస్థలను సంప్రదించారు. భారీ ప్రాజెక్టుల పేరుతో తమకు సిమెంట్ సరఫరా చేయాలని కోరారు. సదరు బ్యాంక్ గ్యారంటీ నిజమేనని నమ్మిన కంపెనీ యాజమాన్యం, నిందితులకు వివిధ విడతల్లో సిమెంట్ను సరఫరా చేసింది.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం సరఫరా చేసిన సిమెంట్ విలువ 2,02,05,368 రూపాయలు అయితే, నిందితులు చెల్లించిన మొత్తం 5,60,000 రూపాయలు, మోసం చేసిన మిగిలిన మొత్తం 1,96,45,368 రూపాయలు. అంటే రెండు కోట్లకుపైగా విలువైన సరకును తీసుకొని కేవలం నామమాత్రపు సొమ్మును మాత్రమే చెల్లించి, మిగిలిన రూ.1.96 కోట్లను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టారు. నిందితుల నుంచి బకాయిలు రాకపోవడంతో ఏసీసీ సంస్థ ఆందోళన చెందింది. చివరికి తమ వద్ద ఉన్న రెండు కోట్ల బ్యాంక్ గ్యారంటీని నగదుగా మార్చుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఏసీసీ ప్రతినిధులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ను సంప్రదించగా, అక్కడ వారికి పెద్ద షాక్ తగిలింది. నిందితులు సంప్రదించగా అక్కడ వారికి పెద్ద షాక్ తగిలింది. నిందితులు సమర్పించిన ఆ బ్యాంక్ గ్యారంటీ పత్రం తమ బ్యాంక్ నుంచి జారీ కాలేదని, అది పూర్తిగా ఫోర్జరీ చేసిన నకిలీ పత్రమని బ్యాంక్




అధికారులు స్పష్టం చేశారు. దీంతో తాము నిలువునా మోసపోయామని గ్రహించిన అదానీ గ్రూ? ప్రతినిధులు పోలీసులను ఆశ్రయించారు. ఏసీసీ లిమిటెడ్ రీజినల్ సేల్స్ మేనేజర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును అత్యంత సీరియస్గా తీసుకున్న పంజాగుట్ట పోలీసులు, జనవరి 24న కేసు నమోదు చేశారు. జయప్రకాష్ ఇన్నార్తి, మన్మోహన్, ఇతరులపై బీఎన్ఎస్లోని సెక్షన్ 406, 420 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు సమాచారం.

# కేసీఆర్ భావోద్వేగం...

## అప్పడు అస్థిత్వం... ఇప్పుడు విచారణలా.

హైదరాబాద్, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా వేడెక్కింది. గత పదేళ్లు రాష్ట్రాన్ని శాసించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నందినగర్ నివాసంలో సిట్ అధికారుల విచారణను ఎదుర్కొన్నారు. కేవలం విచారణే కాదు, అక్కడ చోటుచేసుకున్న పరిణామాలు, కేసీఆర్ వ్యక్తం చేసిన భావోద్వేగాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.విచారణ ప్రారంభానికి ముందు కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనైనట్లు తెలుస్తోంది. మధ్యాహ్న భోజన సమయంలో తన సన్నిహితుల వద్ద ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. నందినగర్లోని కేసీఆర్ నివాసం తెలంగాణ ఉద్యమ కాలంలో కీలక నిర్ణయాలకు వేదిక. “స్వరాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. వ్యూహాలు రచించాను. అలాంటి పవిత్రమైన చోట నేడు నేరారోపణలపై విచారణ ఎదుర్కోవాల్సి రావడం బాధాకరం” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “తెలంగాణ అస్థిత్వం కోసం పోరాడిన గదిలో.. ఇప్పుడు అదే రాష్ట్రంలో విచారణ ఎదుర్కోవడం కాలం చేసిన వింత క్రీడ.” అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయ పడుతున్నారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ విచారణలో సిట్ అధికారులు అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు సమాచారం. సాధారణంగా విచారణ సమయంలో న్యాయవాదులను అనుమతించాలని కోరుతుంటారు, కానీ సిట్ అధికారులు ఇందుకు నిరాకరించారు. నిబంధనల ప్రకారం కేవలం కేసీఆర్ను మాత్రమే ప్రశ్నించారు. విచారణ మొదలవ్వగానే మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఇతర కీలక నేతలను అధికారులు బయటకు పంపేశారు. లోపల కేసీఆర్, సిట్ బృందం మాత్రమే ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక అధికారుల వాంగ్మూలాలు, రికార్డైన ఆధారాల ప్రాతిపదికన కేసీఆర్పై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.కేసీఆర్ విచారణ నేపథ్యంలో హైదరాబాద్లో ఉద్రిక్తత నెలకొంది. నందినగర్ నివాసం చుట్టూ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. తమ నాయకుడిని విచారించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అక్కడక్కడా నిరసనలకు దిగుతుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు సంకేతంగా కనిపిస్తోంది. కేసీఆర్ భావోద్వంతో కేడర్ లో సెంటిమెంట్ పెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతోందని సమర్థించుకుంటోంది. అయితే బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ దుమారం ఏ స్థాయిలో రచ్చకు కారణమయ్యాయో తెలుసు. కానీ ఉద్యమనేత కేసీఆర్ నే విచారించడాన్ని మాత్రం బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. తెలంగాణ సాధించిన నేతగా, దశాబ్ద కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి విచారణ ఎదుర్కోవాల్సి రావడం విశేషమే.!

# నిజాం నగలు తరలింపుపై ప్రతిష్టంబన

హైదరాబాద్, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

హైదరాబాద్ రాజ్య చరిత్ర అంటేనే అంతులేని వైభవం. ఆ వైభవానికి తలమానికం ‘నిజాం ఆభరణాలు’. ఈ నగలు కేవలం రాచరికపు అలంకరణలు మాత్రమే కావు, అవి దక్కన్ సంస్కృతికి, మొఘలాయిల కాలపు కళా చాతుర్యానికి, గోల్కొండ వజ్రాల స్వచ్ఛతకు నిదర్శనాలు. తాజాగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనతో ఈ నిధికి సంబంధించిన లోతైన విషయాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి.ఏడో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో ఈ నగలు అత్యున్నత దశకు చేరుకున్నాయి. 1948లో హైదరాబాద్ విలీనం తర్వాత, తన వారసుల ఆర్థిక భద్రత కోసం నిజాం రెండు ప్రధాన ట్రస్టులను ఏర్పాటు చేశారు. ఒకటి 1951లో ఏర్పాటు చేసిన నిజాం జ్యువెలరీ ట్రస్ట్ కాగా రెండోది 1952లో ఏర్పాటు చేసిన నిజాం సప్లిమెంటరీ జ్యువెలరీ ట్రస్ట్. ఈ ట్రస్టులలోని 173 ఆభరణాలను విక్రయించకుండా, కేవలం నిజాం కుటుంబ వారసుల హక్కులను కాపాడేలా నిబంధనలు రూపొందించారు. అయితే, కాలక్రమేణా వారసుల మధ్య తలెత్తిన వివాదాలు, పన్ను సమస్యల వల్ల ఈ నిధిని విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.1970వ దశకంలో నిజాం వారసులు ఈ నగల వేలానికి ప్రయత్నించగా, భారత ప్రభుత్వం జోక్యం చేసుకుంది. “ఇవి దేశం గర్వించదగ్గ జాతీయ సంపద, వీటిని విదేశీయులకు విక్రయించకూడదు” అని కేంద్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుదీర్ఘ కాలం పాటు జరిగిన ఈ న్యాయపోరాటం 1995లో ముగిసింది. అప్పట్లో ఈ నగల విలువపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో వీటి విలువ వేల కోట్లు ఉంటుందని అంచనా వేసినప్పటికీ, నిజాం వారసులతో కుదిరిన ఒప్పందం ప్రకారం రూ. 218 కోట్లకు భారత ప్రభుత్వం వీటిని దక్కించుకుంది. ఒప్పందం ప్రకారం, అప్పటి నుంచి ఈ నగలు ముంబైలోని ఆర్బీఐ ప్రధాన కార్యాలయంలోని అత్యంత సురక్షితమైన రహస్య గదుల్లో భద్రపరిచారు.ఈ 173 నగల సేకరణలో కొన్ని ప్రపంచ ప్రసిద్ధి గాంచినవి ఉన్నాయి. అందులో జాకబ్ డైమండ్ ఒకటి. ఇది ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద వజ్రం. ఇది 184.75 క్యారెట్ల బరువు కలిగి ఉంటుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, నిజాం తన టేబుల్పై దీనిని ఒక పేపర్ వెయిట్గా వాడేవారు. విక్టోరియా వజ్రం కంటే ఇది పెద్దది. ఇంకో ముఖ్యమైన ఆభరణం సత్లదా. ఏడు వరుసల ముత్యాల హారం ఇది. ఇందులో ఉపయోగించిన ముత్యాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైన ‘బస్రా’ ముత్యాలు. ఇక నిజాం ఖిల్వత్ అలంకరణలు కూడా పేరెన్నికగన్నవి. రాజులు ధరించే దస్తార్ (తలపాగా)పై అలంకరించే ‘సర్ పేంచ్’లు ఇవి. వీటిలో వజ్రాలు, పచ్చలు, కెంపులు అత్యంత నైపుణ్యంతో పొదగబడ్డాయి. ఇవేకాక కేవలం పురుషులకే కాకుండా, అంతఃపుర స్త్రీల కోసం రూపొందించిన భారీ కమ్మలు, పట్టీలు, ఉంగరాలు ఇందులో ఉన్నాయి.

# ప్రత్తిపాటి బాటలో పట్టణ పార్టీ నాయకత్వం

**శిక్షణ తరగతుల్లో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ కార్యదర్శి మద్దు మాల రవి**

**చిలకలూరిపేట, ఫిబ్రవరి - 02 (లక్ష్యం న్యూస్)**



నియోజకవర్గ మాజీ మంత్రి,శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మండల, టౌన్ స్థాయి కమిటీల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధుమాల రవి పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు , అమరావతి ఉద్యమ నేత ఫరూక్ నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై వీరు కీలక అవగాహన పొందారు.ఈ సందర్భంగా సమాద్ ఖాన్, రవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు, నిబద్ధతకు మారుపేరని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలను ఉన్నత స్థానాల్లోకి తీసుకురావడమే పార్టీ లక్ష్యమని, అన్ని కులాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక పార్టీ టీడీపీ అని స్పష్టం చేశారు.

# ఒంగోలు జాతి వృషభ రాజముల బల ప్రదర్శన పోటీలు



**నాదెండ్ల, ఫిబ్రవరి - 02 (లక్ష్యం న్యూస్ )**

గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నందికుంట విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జరిగే ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు బల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా సోమవారం 2 పళ్ళు విభాగానికి పోటీ జరుగుతుంది. ముఖ్య అతిథిగా చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు చేతులమీదగా ప్రారంభించటం జరిగింది. ఈ విభాగంలో మొత్తం 10 జతలు ఎద్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నాదెండ్ల పి ఏ సీ యస్ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, నాదెండ్ల యస్ ఐ వెంకటేశ్వరరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనటం జరిగింది.

# ఘోర రోడ్డు ప్రమాదం ?

## అధికారుల నిర్లక్ష్యం మరో ప్రాణం తీసింది

వికారాబాద్ లక్ష్యం న్యూస్

పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బైక్ను లారీ ఢీకొనడంతో ఓ బాలుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన స్థానికులను తీవ్ర విషాదంలోకి నెట్టింది.బుగ్గ రామేశ్వరం వద్ద ఉన్న ప్రమాదకర మలుపు వల్ల గతంలో కూడా ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయినప్పటికీ, ఆ ప్రమాదకర టర్నింగ్ను సరిచేయడంలో సంబంధిత అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాద స్థలాలను గుర్తిస్తామని అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారని, గుర్తించినప్పటికీ తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి విషాద ఘటనలకు కారణమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి, ప్రమాదకరమైన బుగ్గ రామేశ్వరం మలుపును వెంటనే సురక్షితంగా మార్చి, మరిన్ని ప్రాణ నష్టాలను నివారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# కర్మాన్ఘాట్ ఆలయ భూముల్లో కలకలం

రంగారెడ్డి లక్ష్యం న్యూస్

కర్మాన్ ఘాట్ ఆలయ భూముల్లో కూల్చివేతలు కలకలం రేపాయి. తెల్లవారు జామున 4 గంటలకు ఇండ్ల కూల్చివేతకు ఆలయ అధికారులు రంగం సిద్ధం చేసారు. హైకోర్టులో కేసు ఉండగానే కూల్చివేతలకు అధికార యంత్రాంగం సిద్ధమయింది. ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై బాధితులు ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. 20 ఏళ్లకు పైగా నివాసం ఉంటున్న 20 కుటుంబాలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని వారి ఆరోపణ. అ పీలు చేసుకునేందుకు 90 రోజులున్నా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కోర్టులో విచారణ పెండింగ్లో ఉండగానే ఇళ్లు కూల్చివేస్తామంటూ రావడంపై బాధితుల ఆవేదన. అధికారులు దౌర్జన్యానికి దిగుతున్నారని స్థానికులు ఆందోళనకు దిగారు.

# సౌమ్య కుటుంబానికి అండగా ప్రభుత్వం

## ఎక్సైజ్ పోలీసులకు ఆయుధాలు

నిజామాబాద్, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు, మాదక ద్రవ్యాల మహమ్మారిని అంతం చేసేందుకు కొందరు అధికారులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. అటువంటి ఒక ధీరవనిత, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య. గంజాయి స్మగ్లర్ల అరాచకానికి ఎదురొడ్డి నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆమె త్యాగం నేడు యావత్ తెలంగాణను కన్నీటి పర్యంతం చేస్తోంది. జనవరి 23న నిజామాబాద్లో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఎక్సైజ్ బృందం తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలోనే స్మగ్లర్లు తప్పించుకునే ప్రయత్నంలో తమ వాహనంతో సౌమ్యను అత్యంత కిరాతకంగా ఢీ కొట్టారు. అంతటితో ఆగకుండా ఆమెపై నుంచి వాహనాన్ని పోనిచ్చారు. తీవ్రంగా గాయపడిన సౌమ్య చావుబతుకుల మధ్య పోరాడుతూ, ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ కన్నుమూశారు. సౌమ్య త్యాగాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె కుటుంబానికి అండగా నిలిచేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. సౌమ్య కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం ప్రకటించింది. ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించబోతున్నట్టు మంత్రి తెలిపారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. ఈ ఘటన ఎక్సైజ్శాఖలో ఒక ప్రధాన చర్చకు దారి తీసింది. సాధారణ పోలీసులు మాదిరిగా కాకుండా ఎక్సైజ్ అధికారులు తరచూ ఆయుధాలు లేకుండానే ప్రమాదకరమైన స్మగ్లర్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే క్షేత్రస్థాయి అధికారులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ పోలీసులకు ఆయుధాలు సమకూరుస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. సౌమ్య మృతదేహం ఆమె స్వగ్రామం నిజామాబాద్ జిల్లా మోస్రా చేరుగానే ఆ ప్రాంతమంతా శోకసంద్రమైంది. తమ ఊరి బిడ్డ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వీరనారిని ఆఖరిసారి చూసేందుకు ప్రజలు తరలి వచ్చారు. కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు ఊరంతా ఆమె పార్థి దేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌమ్య అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది భారీగా తరలి వచ్చి తమ సహచర ఉద్యోగికి ఘన నివాళి అర్పించారు. గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు.

# రిజిస్ట్రేషన్లతో భారీగా ఆదాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

తెలంగాణలో భూముల ధరలు భారీగా పెరిగాయి. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికి రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఒక్క డిసెంబర్ నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చి చేరినట్లు అధికారులు వెల్లడించారు.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం మరోసారి పుంజుకుంటోంది. హైదరాబాద్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, జిల్లాల్లోనూ ఇళ్ల స్థలాలు, ఫ్లాట్ల కొనుగోళు పెరుగుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క డిసెంబరు నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు నమోదైన రాబడిలో మే నెలలో వచ్చిన రూ.1,390 కోట్లు అధికం. తాజాగా డిసెంబరులో ఆ రికార్డును అధిగమించింది. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వార్షిక రికార్డులను కూడా అధిగమించి అత్యధిక రాబడిని నమోదు చేసింది.

# ఏఐ సిటీగా అమరావతి



**విజయవాడ, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్**

రాజధాని అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగా మాత్రమే కాకుండా జ్ఞానం, సాంకేతికతకు కేంద్రబిందువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ ఆలోచన వెనుక రాష్ట్ర యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించి, అధిక వేతన ఉద్యోగాలు సృష్టించాలనే దృఢ సంకల్పం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలనే దృష్టితో ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా రాజధాని పరిధిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో క్వాంటం కంప్యూటింగ్ సౌకర్యాలు వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. దీనికి అనుబంధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయాన్ని వచ్చే నెల 19న ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.అమరావతి పేరు వినగానే సాంకేతికత గుర్తుకొచ్చేలా నగరాన్ని తీర్చిదిద్దాలన్న ఆలోచనతో సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని అధికారులు చెబుతున్నారు. నగర నిర్మాణం నుంచి గుర్తింపు వరకు ప్రతీ అంశంలో టెక్నాలజీ కనిపించాలనే ఉద్దేశంతో అమరావతిని "ఏఐ సిటీ"గా నిలబెట్టాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారు. ఈ దిశగా అమరావతి పేరుతోనే ఏఐ భావన ప్రతిబింబించేలా ప్రత్యేక లోగో రూపకల్పన చేయాలన్న ఆలోచన కూడా తీసుకొచ్చారు.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్విడియా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో వచ్చే రెండేళ్లలో రాష్ట్రానికి చెందిన దాదాపు పది వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో శిక్షణ అందించనున్నారు. అంతేకాకుండా అమరావతిలో స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేలా అవసరమైన మద్దతు కూడా ఈ విశ్వవిద్యాలయం ద్వారా లభించనుందని చెబుతున్నారు.ప్రపంచవ్యాప్తంగా ఏఐ విప్లవం వేగంగా విస్తరిస్తోంది. అమెరికా తర్వాత ఎక్కువ సంఖ్యలో ఏఐ నైపుణ్యం కలిగిన యువత భారత్‌లోనే ఉన్నారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిని అవకాశంగా మలుచుకుని, రాష్ట్రాన్ని కేవలం సేవలు అందించే స్థాయిలో కాకుండా, సాంకేతికతను సృష్టించే స్థాయికి తీసుకెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. గతంలో హైదరాబాద్ ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసిన అనుభవం ఉన్న చంద్రబాబు, ఇప్పుడు అమరావతిని గ్లోబల్ డిజిటల్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏఐ చుట్టూనే తిరుగుతుందని భావిస్తున్న నేపథ్యంలో, ప్రతి కుటుంబం నుంచి ఒక ఏఐ నిపుణుడు తయారవ్వాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తున్నారని చెబుతున్నారు. ఈ ప్రయత్నాల ద్వారా మధ్యతరగతి ఆదాయాలు పెరగడమే కాకుండా, రాష్ట్రం భవిష్యత్ తరాలకు బలమైన సాంకేతిక పునాది వేయనుందని ప్రభుత్వ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# భారీగా తగ్గిన స్పామ్ కాల్స్

ముంబై, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' పోర్టల్, యాప్ అద్భుత ఫలితాలను ఇస్తోంది. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సుమారు 1.52 కోట్ల మొబైల్ నంబర్లను బ్లాక్ చేసినట్లు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. వినియోగదారుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంచార్ సాథీ యాప్ పనితీరును వివరిస్తూ.. గతంలో విదేశాల నుండి వచ్చే నకిలీ కాల్స్ సంఖ్య 1.35 కోట్లుగా ఉండేదని, ఇప్పుడు అవి 95 శాతం మేర తగ్గాయని మంత్రి తెలిపారు. అంతే కాకుండా మోసపూరిత సిమ్ కార్డులతో లింక్ అయిన దాదాపు 27 లక్షల వాట్సాప్ ఖాతాలను కూడా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు 2 కోట్ల మందికి పైగా వినియోగదారులు సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.ఈ యాప్ ద్వారా ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత వివరాలపై నిఘా పెడుతుందన్న ఆరోపణలను మంత్రి ఖండించారు. ఇందులో ఎలాంటి నిఘా ఉండదని, కేవలం సైబర్ మోసాలను అడ్డుకోవడానికే దీన్ని రూపొందించామని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రతలో ఇది ఒక బలమైన ఆయుధంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# వెనిజులాతో ఆయిల్ ఒప్పందం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

పంచంలో చమురు దిగుమతుల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. చైనా తర్వాత ఎక్కువ మార్కెట్ ఉన్న దేశం భారతే. అందుకే పెట్రోలియం ఉత్పత్తి దేశాలు భారత్‌కు ఎగుమతి చేయడానికి చూస్తుంటాయి. భారత్ కూడా ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ దేశాలతో అగ్రిమెంట్ చేసుకుంది. ప్రస్తుతం రష్యా నుంచి ఎక్కువ మొత్తంలో చమురు దిగుమతి చేసుకుని యురోపియన్ యూనియన్, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తోంది. ఫలితంగా భారత్ లాభపడుతోంది. అయితే రష్యానుంచి భారత్ చమురు దిగుమతికి చెక్ పెట్టేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే చమురు దిగుమతిని సాకుగా చూపి 25 శాతం సుంకాలు విధించారు. తాజాగా వెనెజువెలా చమురు డీల్‌లో భారత్ పాత్రపై అనూహ్య వ్యాఖ్యలు చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, భారత్ ఆ చమురు దిగుమతులు పెంచనుందని ప్రకటించారు. అయితే దీనిపై భారత్ స్పందించలేదు.వెనెజువెలాలోని భారీగా ఉన్న చమురు నిల్వల కోసమే ట్రంప్ సైలెంట్ ఆపరేషన్ నిర్వహించి అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను ఎత్తుకొచ్చారు. ప్రస్తుతం ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు స్వీరించారు. ట్రంప్ మాత్రం 'ఆమె నా కోరికల ప్రకారం పాలిస్తోంది. చమురు మొత్తం మాకు చేరే వరకు కొనసాగుతారు' అని ట్రంప్ స్పష్టం చేశారు. 'మేము వెనెజువెలాతో ఒప్పందం కుదుర్చుకున్నాం. భారత్ కూడా చేరనుంది' అని ట్రంప్ తెలిపారు. చైనా కూడా చర్చల్లో ఉందని, దాన్ని స్వాగతిస్తామని చెప్పారు. వెనెజువెలా చమురు నిల్వలు పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉన్నాయని స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. ఇటీవల భారత ప్రధాని మోదీ, రోడ్రిగ్జ్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులపై ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తన ఆధిపత్యం చాటుకునేందుకు భారత్‌ను బద్నాం చేస్తున్నట్లు తెలుస్తోంది.వెనెజువెలా చమురు కొనుగోలుతో భారత్‌కు చమురు దిగుమతులు సులభమవుతాయి. కానీ అమెరికాకు తొలొగ్గాల్సి ఉంటుంది. చైనా పాల్గొంటే గ్లోబల్ ఎనర్జీ డైనమిక్స్ మారవచ్చు. ట్రంప్ వ్యాఖ్యలపై భారత్ అధికారికంగా స్పందించలేదు.

# భారీగా పెరిగి... తర్వాత తగ్గి...



**ముంబై, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్**

ఏడాదిగా భారీగా పెరుగుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు రెండు రోజులుగా రికార్డు స్థాయిలో పతనం అవుతున్నాయి. 2025 ప్రారంభంలో 10 గ్రాముల బంగారం రూ.లక్ష లోపు ఉండగా, ఇప్పుడు రూ.1.50 లక్షలు దాటింది. ఈ జనవరిలో 26 శాతం పెరిగింది. ఇక వెండి ధర గత జనవరిలో కిలో రూ.70 వేలు ఉండగా ఈ జనవరిలో 56 శాతం పెరిగి రూ.3.50 లక్షలకు చేరింది. అయితే సడెన్‌గా ధరల పతనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.2025లో భారత్‌లో ఈ లోహాలు గణనీయ రైజ్ చూపాయి. గరిష్ఠ స్థాయికి చేరిన తర్వాత కొనుగోళు ఆగిపోయాయి. పెట్టుబడిదారులు దూరమయ్యారు. ఇప్పటికే కొన్నవారు లాభాలు లాక్ చేసుకోవడానికి అమ్మకాలు మొదలుపెట్టారు. డాలర్ విలువ 0.4% పెరగడం ఈ ట్రెండ్‌ను మరింత ఊర్చిందిధరల పతనానికి మూల కారణం అమెరికాలో రాజకీయ టెన్షన్స్. ట్రంప్, ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ మధ్య దీర్ఘకాల విభేదాలు తీవ్రమయ్యాయి. ట్రంప్ వడ్డీ రేట్లు తగ్గించమని ఒత్తిడి తెచ్చాడు, కానీ పావెల్ స్వతంత్రంగా పని చేయాలని నిరసిస్తున్నారు. పావెల్ తనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశించారని, డాలర్ బలోపేత చర్యలు చేపట్టానని ప్రకటించారు. ట్రంప్ పావెల్‌ను నియమించినా, మేలో పదవి ముగియనుంది. కానీ, ట్రంప్ ఆరు నెలల ముందే పావెల్ వారసుడుగా కెవిన్ వార్ష్‌ను ప్రకటించడం గందరగోళాన్ని మేల్కొల్పింది.ట్రంప్ విధానాల వల్ల అమెరికా స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. ఈ అస్థిరత ప్రపంచ పెట్టుబడిదారులను భయపెట్టింది. బంగారం, వెండి వంటి సేఫ్ హేవెన్ ఆస్తులు కూడా అమ్మకాలకు గురయ్యాయి. భారత్‌లో డిమాండ్ తగ్గడంతో ధరలు మరింత పడిపోయాయి.బంగారం, వెండి ధరల పతనం అవకాశాలను అందిస్తోంది ? తక్కువ ధరల్లో కొనుగోలు చేయవచ్చు. కానీ ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ మార్పులు, ఫెడ్ పాలసీలు దృష్టిలో ఉంచుకోవాలి. షార్ట్?టర్మ్ వోలటాలిటీ ఉంటుంది, లాంగ్?టర్మ్ ఇన్వెస్టర్లు ఓపిక పాటించాలి.

# మళ్లీ బూతుల సంస్కృతి

**గుంటూరు, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు, తదనంతర పరిణామాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. రాజకీయాల్లో విమర్శలు సహజం, కానీ ఆ విమర్శలు స్థాయి దాటినప్పుడు అవి పార్టీల మనుగడకే ప్రమాదకరంగా మారుతాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రం ప్రస్తుతం విమర్శలు, ప్రతివిమర్శలతో కాక, వ్యక్తిగత దూషణలు, అభ్యంతరకర భాషతో కలుషితమవు తోంది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబ ౖపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు నాగరిక సమాజం తలదించుకునేలా ఉన్నాయి. ఒక సీనియర్ నేతగా, మాజీ మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి, ఇలాంటి భాషను వాడటం కేవలం వ్యక్తిగతం కాదు, అది ఆ పార్టీ సంస్కృతినే ప్రతిబింబిస్తోంది.రాజకీయ పార్టీలకు అధికారం ముఖ్యం కావచ్చు, కానీ నైతికత అంతకంటే ముఖ్యం. గతంలో ఐటీడీపీకి చెందిన ఒక కార్యకర్త వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు, టీడీపీ వెంటనే స్పందించింది. అతడిని పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, చట్టపరమైన చర్యలకు సహకరించింది. ఇది ఒక పార్టీకి ఉండాల్సిన బాధ్యతాయుతమైన వైఖరి.కానీ వైసీపీ విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించాల్సింది పోయి, పార్టీ శ్రేణులు ఆయన్ను సమర్థిస్తున్నాయి. దీనికి తోడు కులం కార్డును తెరపైకి తెచ్చి, అంబటిపై దాడిని కాపు సామాజికవర్గంపై దాడిలా చిత్రీకరించే ప్రయత్నం చేయడం రాజకీయ దిగజారుడు తనానికి పరాకాష్టగానే చూడాలి. తప్పు చేసినప్పుడు వ్యక్తిని తప్పు పట్టాలి తప్ప, దానికి కులాన్ని అంటగట్టడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం పార్టీకి దీర్ఘకాలంలో నష్టమే చేకూరుస్తుంది.గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలను సాకుగా చూపి, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడులు చేశారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఆ దాడులను సమర్థిస్తూ, "అధినేతను తిడితే కేడర్‌కు బీపీ రావడం సహజం" అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అదే సూత్రాన్ని టీడీపీ కేడర్‌కు వర్తింపజేస్తే వైసీపీ ఎందుకు గగ్గోలు పెడుతోంది? వైసీపీ కేడర్ దాడి చేస్తే అది 'ఆవేశం'. టీడీపీ కేడర్ నిరసన వ్యక్తం చేస్తే అది 'హత్యాయత్నమా?'. ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలు ప్రజల్లో ఆ పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని దూషించినప్పుడు వచ్చే స్పందన కూడా అంతే తీవ్రంగా ఉంటుందని వైసీపీ గ్రహించలేకపోతోంది.2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కోలుకోలేని దెబ్బ తీశారు. 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోవడానికి ప్రధాన కారణం ఆ పార్టీ నేతల అహంకారం, భాషా శైలేనని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే, ఓటమి తర్వాత కూడా వైసీపీ తన ధోరణిని మార్చుకున్నట్లు కనిపించడం లేదు. నేటికీ ఎదురుదాడి, అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలనే ఆయుధాలుగా వాడుతోంది.రాజకీయ పార్టీ అంటే కేవలం ఎన్నికల్లో గెలవడం మాత్రమే కాదు, సమాజానికి ఒక దిశానిర్దేశం చేయడం. బూతులు మాట్లాడే నేతలను వెనకేసుకురావడం ద్వారా వైసీపీ తన కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతోంది. అంబటి రాంబాబు వంటి నేతలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ఆ పార్టీపై ఉన్న బూతుల పార్టీ అనే ముద్ర మరింత బలపడే అవకాశం ఉంది. ఇప్పటికైనా వైసీపీ ఆత్మపరిశీలన చేసుకుని, విమర్శలను అర్థవంతంగా చేయడం నేర్చుకోకపోతే ప్రజల నుండి మరింత దూరమయ్యే ప్రమాదం ఉంది.

# పొరుగుదేశాలకు నిధులు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2,లక్ష్యం న్యూస్

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026లో వివిధ దేశాలకు సహాయం చేసేందుకు నిధులు కేటాయించింది. ఆయా దేశాలకు మొత్తంగా నిధుల కేటాయింపు ఈసారి పెరిగినా.. ఆర్థిక ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని టైట్‌గా కేటాయింపులు చేసింది కేంద్రం. అధిక సాయం పొందిన దేశాల్లో ఈసారి కూడా భూటాన్ టాప్‌లో నిలిచింది. ఈ పొరుగు దేశానికి ఈసారి బడ్జెట్‌లో రూ. 2,289 కోట్లు దక్కాయి. ఆ తర్వాత నేపాల్ రూ.800 కోట్లు దక్కించుకుంది. ప్రతి ఏటా బడ్జెట్‌లో మిత్ర దేశాలు, పొరుగు దేశాలకు ఆర్థిక సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని కేటాయింపులు చేస్తుంది. 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో భాగంగా కేంద్రం ఈ నిధులను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే 2026 బడ్జెట్‌లో విదేశీ వ్యవహారాల శాఖకు మొత్తంగా రూ. 22,119 కోట్లు కేటాయించింది. అందులో వివిధ దేశాలకు సహాయం చేసేందుకు రూ. 5,686 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కాగా, గతేడాదితో (రూ. 5,483 కోట్లు) పోలిస్తే ఈసారి 4 శాతం నిధులు పెరిగాయి. అయితే ఈ బడ్జెట్‌లో ఆర్థిక సహాయం పొందిన లిస్టులో భారత్ పొరుగు దేశమైన భూటాన్ తొలి స్థానంలో నిలిచింది. ఇక బంగ్లాదేశ్‌తో సంబంధాలకు బీటలు వారుతున్నా.. ఆ దేశానికి కూడా కేటాయింపులు చేయడం విశేషం.భారత్‌కు అత్యంత సన్నిహిత మిత్రదేశం అయిన భూటాన్‌కు.. సాయంలో కేంద్రం అధిక నిధులు కేటాయించింది. 2026-2027 సంవత్సరానికిగానూ భూటాన్‌కు రూ. 2,289 కోట్లు కేటాయించింది. అయితే గతేడాది భూటాన్‌కు రూ. 2,150 కోట్లు ఇవ్వగా.. ఈసారి 6 శాతం నిధులు ఎక్కువగా కేటాయించారు. భూటాన్‌లో మౌలిక సదుపాయాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, ఆర్థిక సహకారానికి భారత్ ఈ నిధులు కేటాయిస్తోంది.కాగా, నేపాల్, శ్రీలంకకు కూడా నిధులు కేటాయింపులు పెరిగాయి. నేపాల్‌కు గతేడాది కంటే 14 శాతం పెంపుతో రూ. 800 కోట్లు ఇచ్చింది. శ్రీలంకకు రూ. 400 కోట్లు ఇచ్చింది. మారిషస్‌కు 10 శాతం పెంపుతో రూ. 550 కోట్లు కేటాయించింది. కాగా, మల్దీవులుకు గతేడాది కంటే 8 శాతం నిధులు తగ్గాయి. ఈ ద్వీప దేశానికి కేంద్రం రూ.550 కోట్లు కేటాయించింది. మరో పొరుగు దేశం అఫ్గానిస్తాన్‌కు నిధుల కేటాయింపుల్లో తేడాలేదు. గతేడాది లాగే ఈసారి కూడా రూ. 150 కోట్లు ఇచ్చింది భారత ప్రభుత్వం. మయన్మార్‌కు 10 శాతం పెంచి రూ. 300 కోట్ల నిధులు కేటాయించింది.ఇవే కాకుండా ఆఫ్రికా ఖండంలోని పలు దేశాలకు మొత్తంగా రూ.225 కోట్లు, లాటిన్ అమెరికా దేశాలకు రూ.120 కోట్లు, యూరేసియన్ దేశాలకు రూ.38 కోట్లు కేటాయింపులు చేసింది కేంద్ర ప్రభుత్వం.




వివిధ దేశాలకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల వివరాలు :

భూటాన్ – రూ. 2288.55 కోట్లు
నేపాల్ – రూ. 800 (గతేడాది కంటే రూ. 100 కోట్లు అదనం)
మాల్దీవులు – రూ. 550 (రూ. 50 కోట్లు తగ్గుదల)
మారిషస్ – రూ. 550 (రూ. 50 అదనం)
శ్రీలంక – రూ. 400 (రూ. 100 కోట్లు అదనం)
మయన్మార్ – రూ. 300 కోట్లు (రూ. 50 కోట్లు తగ్గుదల)
ఆఫ్ఘనిస్తాన్ – రూ. 150 కోట్లు (రూ. 50 కోట్లు అదనం)
బంగ్లాదేశ్ – రూ. 60 కోట్లు ( రూ. 60 కోట్లు తగ్గుదల)
మంగోలియా – రూ. 25 (రూ. 20 కోట్లు అదనం)
సీషెల్స్ – రూ. 19 కోట్లు

# విశాఖలో గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

విశాఖపట్నం ఒకప్పుడు ప్రశాంతతకు చిరునామాగా నిలిచేది. సముద్రతీర గాలితో, పచ్చని కొండలతో ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన ఈ నగరం 'సిటీ ఆఫ్ డెస్టినీ'గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అయితే కాలక్రమేణా అభివృద్ధి వేగం పెరిగిన కొద్దీ, దానికి అనుసంధానంగా కాలుష్యం కూడా విస్తరించింది. అభివృద్ధి అవసరమే అయినప్పటికీ, అదే ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతుండటంపై మేధావులు, పర్యావరణవేత్తలు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన సందర్భంగా కాలుష్య సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కాలుష్య నియంత్రణ విషయంలో ఇక సీరియస్ చర్యలు తప్పవని అధికారులకు ఆయన స్పష్టంగా సూచించారు. చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా, కఠినంగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ యంత్రాంగం, పరిశ్రమలు, ప్రజలు అందరూ కలిసి పనిచేస్తేనే కాలుష్యాన్ని నియంత్రించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఉత్తరాంధ్ర ప్రాంతంలో అభివృద్ధి పెరిగినంత వేగంగా కాలుష్యం కూడా పెరిగిపోయిందని



పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రసాయన పరిశ్రమల వల్ల చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్న పరిస్థితి ఉందని, పిల్లల్లో చర్మ వ్యాధులు, మహిళల్లో గర్భస్రావాలు, పెద్దల్లో ఊపిరితిత్తుల సంబంధిత రోగాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇది అభివృద్ధి పేరుతో ప్రజల జీవితాలతో చెలగాటమాడటమేనని ఆయన వ్యాఖ్యానించారు.విశాఖ పోర్టు పరిసర ప్రాంతాల్లో బొగ్గు ధూళి వల్ల కాలుష్యం అధికమవుతోందని, దాని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పరిశ్రమలు రావడాన్ని ప్రభుత్వం వ్యతిరేకించడం లేదని, కానీ అవి నిబంధనలు పాటిస్తూ, కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పరిశ్రమల్లో తప్పనిసరిగా అమలు చేయాల్సిన 33 శాతం గ్రీన్ బెల్ట్ నిబంధనను కచ్చితంగా పాటించాలన్నారు.పర్యావరణ అధికారులు కూడా మొక్కుబడి చర్యలకే పరిమితం కాకుండా, జీవ వైవిధ్యాన్ని కాపాడే విధంగా పని చేయాలని పవన్ సూచించారు. ఇదే సందర్భంలో ఆయన 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది కోస్తా జిల్లాల పరిధిలో సుమారు 970 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని అయిదు కిలోమీటర్ల వెడల్పుతో, మూడు బఫర్ జోన్లుగా అభివృద్ధి చేసి, పచ్చని మొక్కల గోడ నిర్మించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని వివరించారు. ఈ ప్రణాళికలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ గ్రీన్ వాల్ తీర ప్రాంతాన్ని రక్షించడమే కాకుండా, కాలుష్యానికి దీర్ఘకాలిక పరిష్కారంగా నిలుస్తుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.




# భారత్‌తో ఆడబోమన్న పాకిస్థాన్

కొన్ని రోజుల్లో టీ20 ప్రపంచ కప్ ప్రారంభం కానున్న తరుణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో తమ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు పాకిస్థాన్ ప్రకటించిన నేపథ్యంలో ఐసీసీ స్పందించింది. పీసీబీ ఈ నిర్ణయంపై ఆలోచించుకోవాలని కోరింది.

# కొబ్బరికాయ కొట్టే సంప్రదాయం వెనుక ఆంతర్యం ఏమిటి -ఎప్పుడు, ఎలా ప్రారంభమైంది

ఇంట్లో పూజ చేసినా, గుడికి వెళ్లినా కొబ్బరికాయ కొట్టడం ఆచారం. చాలామంది ఈ సంప్రదాయం పాటిస్తారు. అసలు కొబ్బరికాయ హిందువులకు మాత్రమే ఎందుకు ప్రత్యేకం..? కొబ్బరికాయను ఎందుకు పగులగొడతారు.కొబ్బరికాయ సంస్కృతంలో దేవుడికి ప్రతిరూపం. కొబ్బరికాయను శ్రీఫలం అని కూడా పిలుస్తారు. శ్రీఫలం అంటే.. దేవుడి ఫలం అని అర్థం..హిందూ సంప్రదాయంలో కొబ్బరికాయను మనిషి తలకు ప్రతీకగా భావిస్తారు. కొబ్బరికాయపైన ఉండే పీచు మనిషి జుట్టు, గుండ్రటి ఆకారం మనిషి ముఖం, కొబ్బరికాయలోపల ఉండే నీళ్లు రక్తం, గుజ్జు లేదా కొబ్బరి మనసుని సూచిస్తాయికొబ్బరికాయ వెనక భాగంలో




ఉండే మూడు కన్నులకు చాలా మంచి అర్థం ఉంది. ముక్కంటిగా పిలువబడే.. శివుడి మూడు కన్నులను ఆ మూడు గుర్తులు సూచిస్తాయి పూర్వకాలంలో చాలా మంది, చాలా సందర్భాల్లో నరబలి ఇచ్చేవాళ్లు. అంటే దేవుడికి మనుషులను బలిగా ఇచ్చేవాళ్లు. ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పడానికే ఆధ్యాత్మిక గురు ఆది శంకర నరబలికి బదులుగా కొబ్బరికాయను దేవుడికి సమర్పించండని ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు.కొబ్బరికాయ పగలగొట్టడం వెనక అంతరార్థం ఉంది. ఇలా టెంకాయను పగులకొడితే.. మనుషుల అహం, తొలగిపోతుందని, అలాగే చాలా స్వచ్ఛంగా ఉండాలని సూచిస్తుంది. దాంతోపాటు తమ కోరికలు తీర్చిన దేవుడికి మొక్కుగా కొబ్బరికాయను సమర్పిస్తారు భక్తులు.

# టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ బదిలీ, నెక్స్ట్ ఏంటీ?

తిరుమల, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

తిరుమల లడ్డూ కల్తీ అంశలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్‌ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వులలో ఆదేశించారు.అనిల్ కుమార్ సింఘాల్ 1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలోనూ ఆయన టీటీడీ ఈవోగా సుదీర్ఘ కాలం పనిచేశారు. 2017 మే 6 నుండి 2020 అక్టోబర్ 4 వరకు మొదటి విడతలో టీడీపీ, వైసీపీ హయాంలో టీటీడీ ఈవోగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్ర సర్వీసులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆయనను రెండోసారి టీటీడీ ఈవోగా నియమించడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో అనిల్ సింఘాల్ మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో టీటీడీ పాలనలో కొత్త మార్పులు చోటుచేసుకోనున్నాయి. గతంలో ఆయన టీటీడీ ఈవోగా చేయడం, ఆ సమయంలో లడ్డూ కల్తీ ఆరోపణలతో అనిల్ సింఘాల్‌ను బదిలీ చేసి జీఏడీలో రిపోర్ట్ చేయాలని సూచించారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీపై ప్రత్యేక విచారణ బృందం ఇటీవల తన తుది నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఈ నివేదికతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి నిప్పు రాజుకుంది.సిట్ తన ఛార్జ్ షీట్‌లో తిరుమలకు నెయ్యి సరఫరాలో భారీ అవకతవకలు జరిగినట్లు పేర్కొంది. సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేయడం ద్వారా రూ. 250 కోట్ల కుంభకోణం జరిగిందని వెల్లడించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన భోలే బాబా డెయిరీతో పాటు ఇతర కంపెనీలు నకిలీ సీల్స్, తప్పుడు ల్యాబ్ రిపోర్టులతో టీటీడీని మోసం చేసినట్లు గుర్తించింది. అయితే, తాజా నివేదికలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు లేవని పేర్కొంది. కానీ పామాయిల్, కెమికల్ ఎస్టర్స్ వంటి ఇతర పదార్థాలతో నెయ్యిని కల్తీ చేసినట్లు పేర్కొన్నట్లు వార్తలు రావడంతో చర్చ మొదలైంది.గత వైసీపీ ప్రభుత్వం కావాలనే నిబంధనలు సడలించి, తమకు అనుకూలమైన డెయిరీలకు కాంట్రాక్టులు ఇచ్చిందని టీడీపీ విమర్శిస్తోంది. నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందన్న ఎన్డీడీబీ నివేదికను గుర్తు చేస్తూ, సిట్ నివేదిక కల్తీని ధృవీకరించిందని, ఇది ముమ్మాటికీ భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సిట్ నివేదికలో జంతు కొవ్వు లేదని తేలడంతో



వైసీపీ ఎదురుదాడి ప్రారంభించింది. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే దేవుడిని వాడుకున్నారని, అబద్ధపు ప్రచారంతో భక్తులను అయోమయానికి గురిచేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. క్లీన్ చిట్ లభించిందని వైసీపీ నేతలు వాదిస్తుంటే, కల్తీ జరిగిందని సిట్ స్పష్టంగా చెప్పిందని టీడీపీ సహా కూటమి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ పరస్పర ఆరోపణల నేపథ్యంలో, అసలు దోషులు ఎవరో తేల్చి కఠిన శిక్ష వేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

# క్లీన్ చిట్టా... పాప పరిహారం

తిరుమల, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మళ్లీ చిచ్చు రేపింది. సీబీఐ పర్యవేక్షణలోని సిట్ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను ఇరు పక్షాలు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటంతో, అసలు నిజం ఏంటనేది ఇప్పుడు సామాన్య భక్తులలో సరికొత్త చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా వైసీపీ చేస్తున్న క్లీన్ చిట్ ప్రచారానికి, సిట్ ఛార్జిషీట్‌లో ఉన్న కెమికల్ నెయ్యి వాస్తవాలకు మధ్య రాజకీయ ప్రచారం తెరలా మారిపోతోంది. సిట్ నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు లేదా చేప నూనె ఆనవాళ్లు ఉన్నట్లు నిర్ధారణ కాలేదని వైసీపీ గట్టిగా ప్రచారం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసమే ఈ అపవాదు వేసిందని, ఇప్పుడు సిట్ నివేదికతో తాము సుద్ధపూసలమని నిరూపితమైందని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకున్నందుకు కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కేవలం జంతు కొవ్వు అంశాన్ని మాత్రమే హైలైట్ చేస్తూ, ఇతర అంశాలను పక్కదారి పట్టించే వ్యూహాన్ని వైసీపీ అనుసరిస్తోంది.అయితే, సిట్ ఛార్జిషీట్ లోని లోతైన అంశాలను గమనిస్తే భయంకరమైన వాస్తవాలు బయటపడుతున్నాయి. సిట్ నివేదిక ప్రకారం.. సరఫరా అయిన నెయ్యిలో జంతు కొవ్వు లేకపోవచ్చు కానీ, అది అసలు నెయ్యే కాదు. అది కేవలం ప్రమాదకరమైన కెమికల్స్ , వెజిటబుల్ ఆయిల్స్ తో తయారైన మిశ్రమమని సిట్ తేల్చింది. అంటే, ఐదేళ్ల పాటు లక్షల లీటర్ల కెమికల్ నెయ్యిని భక్తులకు ప్రసాదం రూపంలో పంచారనేది సిట్ ప్రధాన అభియోగం. జంతు కొవ్వు లేదని సంబరపడుతున్న వైసీపీ, ఈ కెమికల్ కల్తీ పై ఎందుకు మాట్లాడటం లేదని టీడీపీ ప్రశ్నిస్తోంది.వైసీపీ ఇంతలా ఎదురుదాడి చేస్తున్నా, కూటమి ప్రభుత్వం నుండి ఇంకా గట్టి కౌంటర్ మొదలవ్వలేదు. దీనికి ప్రధాన కారణం, సిట్ నివేదికపై కోర్టుల స్పందన కోసం ప్రభుత్వం వేచి చూస్తుండటమే కావచ్చు. సీబీఐ నేతృత్వంలోని సిట్ ఇచ్చిన ఈ ఛార్జిషీట్ కోర్టులో విచారణకు వచ్చినప్పుడు, వైసీపీ చేసిన తప్పులు నిబంధనల ఉల్లంఘన, అనర్హులైన వారికి టెండర్లు ఎలా నిరూపితమవుతాయనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాజకీయం కంటే న్యాయపరంగా వైసీపీని ఇరికించాలని కూటమి భావిస్తున్నట్లు కనిపిస్తోంది. త్వరలోనే ఈ సీబీఐ-సిట్ రిపోర్టుపై న్యాయస్థానాలు స్పందించనున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా చేసిన బోలే బాబా డైరీ ,ఇతర సంస్థల వెనుక ఉన్న పెద్ద తలకాయల పాత్రపై కోర్టు ప్రశ్నలు కురిపించే అవకాశం ఉంది. జంతు కొవ్వు లేదన్న ఒక్క పాయింట్ మీద వైసీపీ గెలిచినట్లు కనిపిస్తున్నా, విషపూరితమైన కెమికల్ నెయ్యి సరఫరా జరిగిందని కోర్టు గనుక సీరియస్ అయితే, ఆ పార్టీకి అది కోలుకోలేని దెబ్బ అవుతుంది.సామాన్య భక్తుడికి కావలసింది జంతు కొవ్వు ఉందా లేక కెమికల్స్ ఉన్నాయా అన్నది కాదు.. తమ ఆరాధ్య దైవం ప్రసాదంలో కల్తీ జరిగిందా లేదా అన్నదే ముఖ్యం. సిట్ నివేదిక కల్తీ జరిగిందని స్పష్టంగా చెబుతోంది. ఒకవేళ కేవలం కెమికల్స్ మాత్రమే ఉన్నా, అది కూడా అపచారమే అన్నది భక్తుల విశ్వాసం. కాబట్టి వైసీపీ చేస్తున్న క్లీన్ చిట్ ప్రచారం కేవలం రాజకీయ రంగు పూయడమేనని, కోర్టుల తీర్పు తర్వాత అసలు దోషులు ఎవరో బహిర్గతమవుతాయని టీడీపీ నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**సిట్ రాడార్‌లో ముగ్గురు**

కల్తీ నెయ్యి కేసులో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ప్రభుత్వానికి సిట్ 14 పేజీల లేఖ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ లేఖలోని చివరి పేరాలో ఉన్న అంశాలు కీలకంగా మారాయి. తిరుమలలో నెయ్యి సరఫరాకు సంబంధించిన అప్పట్లో కీలక బాధ్యతల్లో ఉన్న ముగ్గురు ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిట్ స్పష్టంగా చెప్పినట్టు తెలుస్తోంది. ఇందులో అప్పటి , నేటి ఈవో అనిల్ సింఘాల్, అప్పటి అదనపు ఈవో ధర్మారెడ్డి, ఫైనాన్సియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పింది. ఈ సిఫార్సుల మేరకు ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కొన్ని గంటల్లోనే వచ్చే అవకాశం ఉంది. సిట్ తన నివేదికలో అధికారుల తీరుపై తీవ్రమైన విమర్శలు గుప్పించిందని అంటున్నారు. శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యి సరఫరాలో ఉండాల్సిన కఠినమైన నాణ్యతా ప్రమాణాలను



బలహీన పరిచేలా ఈ అధికారులు వ్యవహరించారని సిట్ గుర్తించిందట. ముఖ్యంగా నెయ్యి సేకరణకు సంబంధించిన నిబంధనల తయారీలో కనీసం మనసు పెట్టలేదని ఆరోపించిందని సమాచారం. అత్యంత నిర్లక్ష్యంగా పని చేశారని నివేదికలో పేర్కొందని తెలుస్తోంది. ఈ పద్దతుల వల్ల నెయ్యి నాణ్యతలో పెద్ద ఎత్తున రాజీ జరిగిందనే ఆరోపణ చేరిందంటున్నారు. ఒకప్పుడు తిరుమల నెయ్యి టెండర్లు అంటే అత్యంత కఠినమైన నిబంధనలకు మారుపేరుగా ఉండేదని, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిబంధనల స్వరూపం మారిపోయిందని నివేదికలో వెల్లడించినట్టు సమాచారం. యథేచ్ఛగా నిబంధనలు సడలించడంతో కల్తీకి ఆస్కారం ఏర్పడిందని అంటున్నారు. టెండర్లలో పాల్గొనే డెయిరీలు స్వయంగా పాలు సేకరించాల్సిన అవసరం లేదని రూల్ తీసుకొచ్చారు. వెన్న సేకరణ, నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేకుండా టెండర్లు అనుతిచ్చారు. కనీసం మూడేళ్ల పాటు కార్యకలాపాలు నిర్వహించాలనే రూల్ పక్కన పెట్టారు. టెండర్ దక్కించుకోవడానికి ఉండాల్సిన కనీస టర్నోవర్ మొత్తాన్ని 250 కోట్ల నుంచి 150 కోట్లకు తగ్గించేశారు. ఇలాంటి సడలింపుల ద్వారానే నెయ్యి కల్తీకి ఆస్కారం ఏర్పడిందని సిట్ వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. ఓవైపు దీనిపై రాజకీయ దుమారం రేగుతున్న టైంలోనే సిట్ సిఫార్సుల మేరకు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సిట్ నివేదిక అందుకున్న సుప్రీంకోర్టు ఇంకా ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో అన్న సస్పెన్స్ కూడా కొనసాగుతోంది.

# ముద్రగడ దారెటు..

కాకినాడ, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

కాపు నాయకుడు అనగానే ముందుగా గుర్తుకు వచ్చే పేరు ముద్రగడ పద్మనాభం. కాపు సామాజిక వర్గం నుంచి ఎంతో మంది రాజకీయంగా ఎదిగినా, రిజర్వేషన్ ఉద్యమం ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేతగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే ఆయన రాజకీయ ప్రస్థానం ఎప్పుడూ ఒకే దిశలో సాగలేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఉద్యమ నాయకుడిగా ప్రజల్లో ఆదరణ పొందినప్పటికీ, కొన్ని సందర్భాల్లో అదే సామాజిక వర్గానికి వ్యతిరేకంగా ఆయన వైఖరి కనిపించిందని రాజకీయ విశ్లేషకులు అంటారు.ఇటీవల జరిగిన 2024 ఎన్నికల్లో ఆయన ఇచ్చిన పిలుపును కాపు వర్గం పెద్దగా పట్టించుకోలేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ముఖ్యంగా జనసేన పార్టీ పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ ఓటమి కోసం ప్రయత్నించినా, ఆ ప్రయత్నాలు ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఎన్నికల ఫలితాల అనంతరం జగన్మోహన్ రెడ్డిను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పోరాడతానని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. అయితే ఆ సమయంలోనే ఆయన అనారోగ్యానికి గురికావడంతో రాజకీయంగా చురుగ్గా ముందుకు సాగలేకపోయారు.ముద్రగడ రాజకీయ జీవితం ప్రారంభ దశలో ఎంపీగా, మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కానీ ఆ తర్వాత ఎమ్మెల్యేగా ఓడిపోవడం ఆయనను తీవ్రంగా కలచివేసిందని చెబుతారు. ఆ ఓటమి తరువాత తీసుకున్న కొన్ని నిర్ణయాలు రాజకీయంగా సరైనవి కాదన్న అభిప్రాయం ఉంది. ప్రస్తుతం వయసు పెరిగిపోవడం, ఆరోగ్య సమస్యలు ఉండటంతో తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారని సమాచారం.ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. గౌరవం ఇస్తే పార్టీలో చేరేందుకు సిద్ధమని ఆయన సంకేతాలు పంపినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. మొదట పవన్ సానుకూలంగా స్పందించినా, ఆ తర్వాత పరిస్థితులు మారడంతో ముద్రగడ మనస్తాపానికి గురయ్యారని అంటారు. అదే సమయంలో ఆయన తాడేపల్లి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఆయనకు గౌరవం లభించినప్పటికీ, పార్టీ భవిష్యత్తుపై అనేక అనుమానాలు నెలకొన్నాయి.ప్రస్తుతం గోదావరి జిల్లాల్లో పవన్ ప్రభావం కొనసాగుతుండటం, వైసీపీ బలహీనంగా కనిపించడంతో 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి అవకాశాలు తక్కువేనన్న చర్చ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ముద్రగడ ఆలోచన మారుతున్నట్టు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవల టీడీపీకి చెందిన సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప తో ఆయన భేటీ కావడం మరింత ఆసక్తిని రేపింది. ఈ భేటీ మర్యాదపూర్వకమేనని చెప్పినా, దీని వెనుక రాజకీయ వ్యూహం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కుమారుడి రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా ముద్రగడ కూటమి పార్టీల వైపు చూస్తున్నారన్న ప్రచారం బలపడుతోంది. గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఎదురైన నష్టాన్ని సరిదిద్దుకునే ప్రయత్నంగా దీనిని కొందరు భావిస్తున్నారు. అయితే ఈ ప్రచారంలో నిజం ఎంతుందో, ఆయన తదుపరి అడుగు ఏమిటో కాలమే నిర్ణయించాల్సి ఉంది.

# ఉగాదికి జాబ్ క్యాలెండర్

**విజయవాడ, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్**

ఈ ఏడాది మార్చి?ఏప్రిల్ మధ్య జరిగే తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా వినియోగించుకోనుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఉగాది రోజున ఒక కీలక ప్రకటన చేయడానికి సిద్ధమవుతున్నారన్న ప్రచారం ఆసక్తి రేపుతోంది. గతంలో కూడా పెద్ద నిర్ణయాలు, అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో ముందుగానే ప్రజలకు సంకేతాలు ఇచ్చిన లోకేశ్, ఈసారి కూడా అదే తరహా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తోంది. ఈ క్రమం లోనే పెట్టుబడులను ఆకర్షించేందుకు వేగంగా అడు గులు వేస్తోంది. ఇప్పటివరకు దాదాపు 23 లక్షల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.ఇదే సమయంలో ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ ఉద్యోగాలపై కూడా సమీక్ష జరిపినట్టు తెలుస్తోంది. పోలీస్, రెవెన్యూ సహా వివిధ విభాగాల్లో కలిపి 23 వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఏయే శాఖల్లో ఎంతమంది అవసరమో వివరాలతో కూడిన జాబితాను అధికారులు సిద్ధం చేసినట్టు సమాచారం. అంతేకాదు, ఈ ఏడాది రిటైర్ కానున్న ఉద్యోగుల వివరాలను కూడా ముందుగానే పరిశీలించి, ఆ స్థానాలు ఖాళీ కాకముందే భర్తీ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెబుతున్నారు.ఈ మొత్తం ప్రక్రియకు సంబంధించి ఉగాది నాటికి ఒక సమగ్ర జాబ్ క్యాలెండర్ విడుదల చేసే యోచనలో మంత్రి నారా లోకేశ్ ఉన్నారని సమాచారం. ఒకే సారి పోలీస్, గ్రూప్ పరీక్షలు, ఇతర శాఖల ఉద్యోగాలకు సంబంధించిన స్పష్టమైన టైమ్‌లైన్‌ను ప్రకటించే అవకాశముందని అంటున్నారు. ఉగాది రోజున ఈ ప్రకటనను గ్రాండ్‌గా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.గతంలో వైసీపీ ప్రభుత్వం కూడా జాబ్ క్యాలెండర్ పేరిట ప్రకటనలు చేసినా, అవి పూర్తిస్థాయిలో అమలు కాలేదన్న విమర్శలు ఉన్నాయి. 2023లో ఒకసారి మాత్రమే క్యాలెండర్ ప్రకటించి, ఆ తర్వాత ప్రక్రియ నిలిచిపోయిందని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. 2024లో అయితే ఆ అంశం పూర్తిగా తెరమరుగైన పరిస్థితి కనిపించింది. అయితే కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చింది. తాజాగా గ్రూప్?1, గ్రూప్?2 నియామక ప్రక్రియను కూడా ముందుకు తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ఉగాది రోజున రానున్న ప్రకటన నిరుద్యోగ యువతకు పెద్ద ఊరటనిస్తుం దన్న అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి ? ఉగాది రోజున మంత్రి నారా లోకేశ్ చేసే ఆ కీలక ప్రకటన ఏ రూపంలో ఉంటుందన్నదానిపైనే ఉంది.

# అరవ శ్రీధర్ కు నిద్ర లేని రాత్రులు..

కడప, ఫిబ్రవరి 2, లక్ష్యం న్యూస్

జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంలో బాధితులు ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోంది. రోజుకొక వీడియోతో ఆయనకు నిద్ర లేకుండా చేస్తోంది. ఓవైపు అధికారికంగా విచారణ సాగుతున్న టైంలోనే ఇలా ఒక్కో వీడియోతో సంచలనం రేపుతోంది. ఆమె డీప్‌ఫేక్ వీడియోలతో అసత్య ఆరోపణలు చేస్తుందని ఎమ్మెల్యే వర్గం కవర్ చేస్తుంటే ఆమె మాత్రం తన వద్ద చాలా ఆధారాలు ఉన్నాయని చెబుతోంది. అందుకు తగ్గట్టుగానే వీడియోలు రిలీజ్ చేస్తోంది. తాజాగా అసెంబ్లీ నుంచి బాధితురాలికి వీడియో కాల్ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీడియో వదిలారు బాధితురాలు. తాజాగా బయటపడిన వీడియో వివరాల ప్రకారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే అరవ శ్రీధర్ బాధితురాలితో వీడియో చాటింగ్ చేస్తున్నట్టు ఉంది. సభలో ప్రజా సమస్యలు లేవన్నట్టు అసెంబ్లీ ప్రాంగణం నుంచే మహిళకు వీడియో కాల్ చేసి అసభ్యకరమైన రీతిలో మాట్లాడటంపై వైసీపీతోపాటు నార్మల్ నెటిజన్లు ఆన్‌లైన్‌లో విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీ గౌరవ మర్యాదలు కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా ఉన్న అరవ శ్రీధర్ తనను రేప్ చేసి ఐదు సార్లు అబార్షన్ అయ్యేలా చేశారని బాధితురాలు నాలుగు రోజుల క్రితం మీడియా ముందుకు వచ్చారు. తన అధికారాన్ని అడ్డంపెట్టుకొని తనను వేధింపులకు దిగారని ఆరోపించారు. దీనిపై పార్టీ పెద్దలకు, ప్రభుత్వ పెద్దలకు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని అందుకే మీడియా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. మీడియాతో మాట్లాడిన ఆమె తన వద్ద చాలా ఆధారాలు ఉన్నాయని చెప్పారు. తాను డబ్బుల కోసమే, లేకుండా ఎమ్మెల్యేను పెళ్లి చేసుకోవాలని ఉద్దేశంతో ఇదంతా చేయలేదని, తనకు న్యాయం జరగాలని ఆయనకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. తాను పాతిక కోట్లు డిమాండ్ చేసిందని అబద్ధమని చెప్పారు. తన వెనుక వైసీపీ ఉందనే ప్రచారాన్ని కూడా బాధితురాలు ఖండించారు. ఈ ఆరోపణలు వచ్చినప్పటి నుంచి శ్రీధర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తన తప్పు లేదని తనను బ్లాక్ మెయిల్ చేయడానికి సదరు మహిళ డీప్‌ఫేక్ వీడియోలతో పరువు తీస్తున్నారని ఆరోపించారు. కచ్చితంగా మహిళ అసలు రూపం తెలుస్తుందని అన్నారు. ఇంతలో జనసేన పార్టీ కూడా ఈ వివాదంపై స్పందించి విచారణకు కమిటీ వేసింది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విచారణ పూర్తి అయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే ఈ వివాదం మొదలైనప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటమే కాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది

**రంగంలోకి హ్యూమన్ రైట్స్ కమిషన్**

వివాదం దుమారం రేపడంతో జనసేన పార్టీ అంతర్గత విచారణకు ఆదేశించింది. పార్టీ ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని సమాచారం. ఇప్పటివరకు బయటకు వచ్చిన వీడియోలు, అందులో కనిపిస్తున్న అంశాలు, వాటి నిజానిజాలపై కమిటీ సమగ్రంగా పరిశీలన జరుపుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో పాటు ఆరోపణలు చేసిన వీణను కూడా కమిటీ ప్రత్యక్షంగా కలసి వివరాలు తెలుసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.ఈ దర్యాప్తులో భాగంగా ఫిబ్రవరి తొలి వారంలో జనసేన అంతర్గత విచారణ కమిటీ రైల్వే కోడూరు ప్రాంతంలో పర్యటించనుందని సమాచారం. అక్కడ స్థానిక స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి ఒక నివేదిక సిద్ధం చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ నివేదిక ఆధారంగా పార్టీ క్రమశిక్షణ చర్యలు ఏవైనా ఉంటే తీసుకుంటామని స్పష్టంగా తెలియజేశారు. ఈ అంశంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే సమాచారం సేకరించారని, పూర్తి నివేదిక వచ్చిన తర్వాతే తదుపరి నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు.ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం మరో కీలక దశకు చేరింది. వీణ తాజాగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను ఆశ్రయించారు. తనపై లైంగిక దాడి జరిగిందని, పెళ్లి హామీతో మోసం చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఫిర్యాదును ఆమె తరఫున న్యాయవాది ఆజాద్ దాఖలు చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదును స్వీకరించి విచారణకు అంగీకరించడంతో ఈ కేసు జాతీయ స్థాయిలోనూ దృష్టిని ఆకర్షిస్తోంది.అదే సమయంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ కూడా స్పందించారు. ఆమె వీణతో ఫోన్‌లో మాట్లాడి ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో నిజాలు వెలికి తీసి బాధితురాలికి న్యాయం చేయడానికి కమిషన్ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలన్నింటితో ఈ వ్యవహారం కేవలం రాజకీయ అంశంగా కాకుండా, చట్టపరమైన,మానవ హక్కుల కోణంలోనూ కీలకంగా మారింది. అంతర్గత పార్టీ విచారణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు, మహిళా కమిషన్ స్పందన నేపథ్యంలో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయన్నది రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.




# ఒరాకిల్‌లో ఉద్యోగులను తొలగించే యోచనలో..!

అంతర్జాతీయ మీడియాలో ప్రముఖ టెక్ దిగ్గజం ఒరాకిల్ 30 వేల మంది వరకూ ఉద్యోగులను తొలగించే యోచనలో ఉందన్న వార్త సంచలనంగా మారింది. ఏఐపై భారీగా పెట్టుబడులకు సంస్థ సిద్ధమైన నేపథ్యంలో ఈ పరిణామం కి దారితీసింది. అయితే, ఈ వార్తలపై ఒరాకిల్ ఇంతవరకూ స్పందించలేదుఅంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు ఒరాకిల్ పెద్ద ప్రయత్నాలు చేస్తోంది ఓపెన్ ఏఐ సంస్థ సహా వివిధ ప్రధాన కస్టమర్ల కోసం వీటిని ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం 156 బిలియన్ డాలర్ల నిధులు అవసరం. ఈ దిశగా ఒరాకిల్ కోరిన రుణాలను ఇచ్చేందుకు వివిద అమెరికన్ బ్యాంకులు విముఖత వ్యక్తం చేశాయట. దీంతో, నిధులకు కటకట తలెత్తింది (సంస్థ ఈ స్థాయి నిధులను సమకూర్చుకోగలదా? అని ఈక్విటీ, డెట్ ఇన్వెస్టర్లు కూడా సందేహాలను వ్యక్తం చేశారని సమాచారం. నిధుల సమీకరణకు ఒరాకిల్ రంగంలోకి దిగిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాక సంస్థకు దాదాపు 8-10 బిలియన్ డాలర్ల మేర నిధులు అందుబాటులోకి వస్తాయని సమాచారం. ఈ నిధులను ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు కేటాయించే యోచనలో సంస్థ ఉందట

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO